



# విజయభాను







విశాఖపట్నం, మంగళవారం 21-01-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 115 పేజీలు : 8 వెల : 1 రూపాయి


# మూడు రాజధానులు



- ఏపీ కేబినెట్ ఆమోదం
- సీఆర్‌డీఏ రద్దు
- విశాఖ కేంద్రంగా పరిపాలన
- జ్యుడిషియల్ క్యాపిటల్‌గా కర్నూలు
- అమరావతిలోనే అసెంబ్లీ
- ఇన్‌సైడర్ ట్రేడింగ్‌పై లోకాయుక్త
- జిల్లాల సంఖ్య 25కు పెంపు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో సీఆర్‌డీఏ (క్యాపిటల్ రీజియన్ డెవెలప్‌మెంట్ అథారిటీ) రద్దుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. హైపవర్ కమిటీ నివేదికను ఏపీ మంత్రివర్గం ఆమోదించింది. కాగా, నాలుగు కీలక బిల్లులకు ఏపీ మంత్రివర్గం ఆమోదం తెలియజేసింది. పాలన వికేంద్రీకరణ, అన్ని ప్రాంతాలకు సమగ్ర అభివ ృద్ధి బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతిలోనే అసెంబ్లీ కొనసాగనుంది. విశాఖపట్నం కేంద్రంగా ఏపీ సచివాలయం కార్యకలాపాలు జరగనున్నాయి. జ్యుడిషియల్ క్యాపిటల్‌గా కర్నూలు ఏర్పాటు కానుంది. రాష్ట్రాన్ని 4 పరిపాలన జోన్లుగా విభజించాలని, మంత్రులు రెండు చోట్ల అందుబాటులో ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాజధాని ప్రాంతంలో ప్లాట్లు అభివ ృద్ధి చేసి, రైతులకు ఇవ్వాలని ఏపీ మంత్రి వర్గం నిర్ణయించింది. ఇన్‌సైడర్ ట్రేడింగ్‌పై లోకాయుక్తతో విచారణ జరించాలని ఏపీ మంత్రివర్గం నిర్ణయించింది. పులివెందుల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటును మంత్రివర్గం ఆమోదించింది. రాజధాని రైతులకు ఇచ్చే పరిహారంపై సమావేశంలో చర్చ జరిగింది. రైతులకు ఇచ్చే కౌలును 10 ఏళ్ల నుంచి 15 ఏళ్లకు పెంచుతూ, రైతు కూలీలకు నెలవారీగా ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ. 2,500 నుంచి రూ. 5,000లకు పెంచుతున్నట్లు మంత్రివర్గం నిర్ణయించింది. సీఆర్‌డీఏని.. అమరావతి మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీగా మారుస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 13 జిల్లాలను 25 జిల్లాలకు పెంచే విషయంపై కేబినెట్‌లో చర్చ జరిగింది. జిల్లాల విభజన అనంతరం సూపర్ కలెక్టరేట్ వ్యవస్థ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రివర్గం తెలిపింది. అలాగే 11,158 రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకు గానూ రూ. 199 కోట్లు కేటాయింపునకు మంత్రివర్గం ఆమోదించింది.



## మండే అసెంబ్లీ

- ప్రజలకు నిజానిజాలు తెలియాలి
- ప్రశ్నిస్తే మీకు అంత ఉలుకెందుకు?
- స్పీకర్ జడ్జితో సమానం
- సీఎంగారూ సమగ్ర విచారణ చేపట్టాలి
- సభాపతి తమ్మినేని సీతారాం ఆగ్రహం

అమరావతి: అమరావతిలో టీడీపీ నేతల భూకొనుగోళ్ల బండారం బయటపెడుతూ ఆర్థిక, శాసనసభా వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అసెంబ్లీలో చేసిన ప్రకటనపై సభాపతి తమ్మినేని సీతారాం స్పందించారు. రాజధాని పేరుతో గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబునాయుడు, ఆయన బినామీలు పెద్ద ఎత్తున భూ కుంభకోణాలకు పాల్పడ్డారని వివరిస్తూ.. టీడీపీ హయాంలో ఆ పార్టీ నేతలు దోచుకున్న భూముల వివరాలను రాజేంద్రనాథ్ సభముందు పెట్టిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై స్పీకర్ స్పందిస్తూ.. అమరావతి భూముల వ్యవహారంపై ప్రజలకు నిజానిజాలు తెలిసేందుకు, నిజాలు నిగ్గుతేల్చేందుకు

తరువాయి 2లో..

## అమరావతిలో జరిగింది రాజధాని నిర్మాణామా? రియలెస్టేట్ వ్యాపారమా?

- విశాఖ ఏమైనా అరణ్యమా? ఎందుకు భయం..
- ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రశ్న



అమరావతి: విశాఖపట్నంలో ఎగ్జిక్యూటివ్ రాజధాని పెడతామంటే.. ప్రతిపక్ష టీడీపీ నేతలు ఎందుకు భయపడుతున్నారు.. విశాఖపట్నం ఏమైనా అరణ్యమా? అని ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సూటిగా ప్రశ్నించారు. సోమవారం శాసనసభ ప్రత్యేక సమావేశాల్లో పరిపాలన వికేంద్రీకరణ బిల్లును ప్రవేశపెట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ తీరుపై, ఎల్లో మీడియా ప్రచారంపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విశాఖలో మావోయిస్టులు ఉన్నారని ఎల్లో మీడియాతో టీడీపీ నేతలు ప్రచారం చేయిస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ నుంచి గత ప్రభుత్వం అమరావతికి ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. అమరావతిలో జరిగింది రాజధాని నిర్మాణామా? లేక రియల్ ఎస్టేట్ వ్యాపారమా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం 1600 ఎకరాల భూములను 125 ఆర్గనైజేషన్లకు కేటాయించిందని, 1300 ఎకరాలను ప్రైవేటు సంస్థలకు ఇచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వ

తరువాయి 2లో..

## కమ్మ సామాజికవర్గానికి పిలుపు..



అమరావతిః కమ్మ కులస్తుల్ని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా దెబ్బతీయాలన్న ఉద్దేశంతోనే సీఎం జగన్ రాజధానిని తరలిస్తున్నారన్న వాదనలో ఒక్కశాతం కూడా నిజం లేదని, చంద్రబాబు, ఆయన పచ్చమీడియా అధిపతులు కలిసి ఈ రకమైన తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి కొడాలి నాని మండిపడ్డారు. చంద్రబాబు అండ్ కో ప్రచారం వల్ల.. అమరావతిని నిర్మించిందే కమ్మవాళ్ల కోసమనే అభిప్రాయం ప్రజల్లో బలంగా కలిగిందన్నారు. రాజధానుల తరలింపునకు సంబంధించిన 'వికేంద్రీకరణ బిల్లు'పై చర్చలో భాగంగా ఆయన అసెంబ్లీలో మాట్లాడారు. మంత్రి నాని ప్రసంగం ఆయన మాటల్లోనే... "రాజధానిని విశాఖపట్నంకు

తరువాయి 2లో..

## రాజధాని రైతుల హామీలన్నీ నెరవేరుస్తాం



అమరావతి: రాజధాని గ్రామాల ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. గత ప్రభుత్వం కంటే మిన్నగా రాజధాని గ్రామాలకు మేలు చేస్తామని పేర్కొన్నారు. ఏపీ శాసనసభ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజధాని గ్రామాల్లో భూమిలేని నిరుపేదలకు ఇస్తున్న పెన్షన్‌ను రూ.2,500 నుంచి రూ.5వేలకు పెంచబోతున్నామని తెలిపారు. రాజధానికి భూములు ఇచ్చిన పట్టా రైతులతో సమానంగా అసైన్డ్ భూములు ఇచ్చిన అసైన్డ్‌దారులకు రిటర్న్ ప్లాట్లు కేటాయిస్తామని చెప్పారు. భూములిచ్చిన రైతులకు గతంలో జరీబుకైతే రూ.50 వేలు, మెట్ట భూమికి అయితే రూ.30 వేలు 10 ఏళ్లకు

తరువాయి 2లో..

## రాష్ట్ర స్థాయి గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లలో ఏ విధమైన లోపాలు ఉండకూడదు

- ఆర్కే బీచ్‌లో పరేడ్ రిహార్సల్స్
- ఉత్సవాలను ప్రజలు వీక్షించేందుకు భారీ స్క్రీన్ల ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ అధికారులకు ఆదేశం



విశాఖపట్నంః రాష్ట్ర స్థాయి గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లలో ఏ విధమైన లోపాలు ఉండకూడదని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆర్.కె. బీచ్‌లో నిర్వహించిన పరేడ్‌ను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

తరువాయి 2లో..






## బాబు.. ప్రతిపక్షనేతనా.. లేక పనికిమాలిన నేతనా?

### ఆయనది 420 విజన్

### చంద్రబాబుపై ఎమ్మెల్యే రోజా ఫైర్



అమరావతి : టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుపై వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ఆర్‌కే రోజా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అమరావతి అనే భ్రమలో ప్రజలను మోసంచేసి కేవలం గ్రాఫిక్స్‌తోనే ఐదేళ్లు కాలంగడిపారని మండిపడ్డారు. చంద్రబాబు విజన్

తరువాయి 2లో..




# విచ్ఛిన్నకర ప్రాంతీయ ఉద్యమాలు రాష్ట్రానికి నష్టం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకన్న - దేవరాపల్లిలో నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం**




దేవరాపల్లి : స్థానిక ఎన్నికల్లో ప్రజలకు విచ్ఛిన్నకర ప్రాంతీయ ఉద్యమాలు వలన రాష్ట్రానికి జరిగే నష్టాన్ని వివరించి, వామపక్ష శక్తులు బలపర్చడం ద్వారానే ప్రజాసమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి. వెంకన్న అన్నారు. ప్రత్యేక హెూదా విభజన చట్టంలో హామీలు అమలు చేయడం లో , కేంద్ర ప్రభుత్వం విఫలం అయ్యిందని ఆరోపించారు. సోమవారం దేవరాపల్లిలోని సి ఐ టి యు కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం సిపిఎం మండల కార్యదర్శి సి హెచ్. రాజు అద్యక్షతన జరిగింది. అనంతరం వెంకన్న మాట్లాడుతూ దేశం మతన్మోధ విచ్ఛన్న కర శక్తులు చేతుల్లోకి పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.వచ్చే స్థానిక ఎన్నికల్లో ప్రజలను చైతన్యం చేసి వామపక్ష శక్తులను బలపర్చేవిదంగా ఐక్య ఉద్యమాలు చేపట్టడం ద్వారా ప్రజలకు చేరువ కావాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దేశంలోను, రాష్ట్రంలో అర్ధిక సంక్షోభం తీవ్రంగా ఉందని, అధిక ధరలు, ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయని, కొను గోలు శక్తి తగ్గిపోవటం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు మాత్రం సంక్షేమ పథకాల పేరుతో ప్రజలు ద ృష్టిని మళ్ళించి పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. మౌలిక సదుపాయాలు కల్పించటం లోను, ప్రజాసమస్యలు పరిష్కారం చేయటంలోను, అదిక ధరలు నియత్రించటం లోను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని అన్నారు. రాష్ట్రంలో పరిపాలన వికేంద్రీకరణ కోసం మూడు రాజధానుల సమస్యలు వలన ప్రాంతీయ విచ్ఛన్నకర, ఉద్యమాలు జరుగున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు ప్రజలు ఐక్యతకు ప్రమాదం ఏర్పడే విధంగా ఉందన్నారు. విచ్ఛనకర ప్రాంతీయ ఉద్యమాలు వైపు వెళ్ళడానికి అన్నింటికి కారణం అయిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం పై రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను సన్నద్ధం చేసి రాష్ట్ర హక్కులు సాదన కొరకు ఉద్యమించవలసిన రాష్ట్రం ప్రభుత్వం సంక్షేమ పథకాలు స్కీములు వైపు ప్రజలు మళ్ళించి మూడు రాజుదానులు చిచ్చు పెట్టిందన్నారు. అధికారంలోకి రాకముందు విభజనచట్టం లో హమిలు, ప్రత్యేక హదా, పోవరం ప్రాజెక్టు నిర్మానానికి నిధులు, గిరిజన యూనివర్సిటీ ,కడప స్టీల్ ప్లాంట్ ,రైల్వేజోన్ ,రామయ్య పట్నం పోర్టు, రాజధాని నిర్మాణానికి నిధులు వంటి వాటిపై రాష్ట్రం కేంద్రం పై వత్తిడి తేసుకు రాకుండా నోరు మెదపకుండ కేంద్రానికి దూతగ పనిచేస్తుంది ఆరోపించారు. అంటే రాష్ట్ర ప్రభుత్వం ఎ ఆలోచన లో ఉందో ప్రజలు అర్థం చేసుకోసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం పచ్చి అవకాశవాద ధోరణి తో వ్యవ హరిస్తున్నారు. పౌరసత్వచట్టసవరణ బిల్లు తీసుకు వచ్చి ,కులాలు మధ్యమతాలు మద్యచిచ్చు, దేశవ్యాప్త ఆందోళన లకు ఉసు గోలుపింది మరోప్రక్క గ్యాస్ ధరలు రైల్వే చార్జీలు ,పెట్రోల్ డీజిల్ ధరలు పెంచుతూ ఉన్న ఉపాధి అవకాశాలు ,దెబ్బ తీస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చీడికాడ మండల పార్టీ నాయకులు రొంగల దేమునాయుడు, ఇ.నరసింహ మూర్తి ,వి మాడుగుల మండల నాయకులు కె.భవాని, జె. సన్నిబాబు, జె.ఈశ్వరావు, డి.శంకర్, బి.పెరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అధీప్‌రాజు చొరవతో విద్యుత్ వెలుగులు

**- అభినందనలు తెలిపిన శ్రీ దుర్గా గణేష్‌నగర్ వాసులు**

సబ్బవరం : పెందుర్తి నియోజకవర్గ శాసన సభ్యులు అదీప్ రాజు చొరవతో చోడవరం రోడ్డు సెంట్రల్ స్ట్రీట్ లైన్ కు విద్యుత్ వెలుగులు వెలిగించారని శ్రీ దుర్గా గణేష్ నగర్ వాసులు, స్థానిక వైసిపి మహిళ నాయకురాలు బి.పద్మ ఆధ్వర్యంలో సోమవారం క ృతజ్ఞతలు తెలిపి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా బి. పద్మ మాట్లాడుతూ ఇక్కడ గత కొంత కాలం నుండి చోడవరం రోడ్డులో గల స్ట్రీట్ లైన్ విద్యుత్ లైట్లు వెలగడం లేదని, ఇక్కడ వైన్ షాపులు నిర్వహించడం వలన ఇక్కడ ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారు. రాత్రులు చీకటిలో ఏం జరుగుతుందనే భయ ఆందోళన చెంది స్థానిక పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజును శ్రీ దుర్గాగణేష్ నగర్ వాసులు విద్యుత్ వెలుగులు వెలుగిచమని కోరగా వెను వెంటనే స్పందించి విద్యుత్ సంబంధిత అధికారులతో మాట్లాడి చోడవరం రోడ్ లో గల మూడు రోడ్ల కూడలి నుంచి గోర్లివాని పాలెం జంక్షన్ వరకు విద్యుత్ వెలుగులు వెలిగించాలని అన్నారు. ఈ సంద ర్భంగా శ్రీ దుర్గా గణేష్ నగర్ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కృతజ్ఞతలు తెలియ చేసిన వారిలో విజయ, రాధా, నాగవరాలమ్మ, ఎర్రయ్యమ్మ, నాగమణి, కుమారి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు వేసిన బీజేపీ అర్బన్ అధ్యక్షుడు వాయునందనరావు



భీమునిపట్నం : పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం భీమునిపట్టణం అర్బన్ బిజెపి అధ్యక్షుడు సత్తరపు వాయునందనరావు 18వవార్డులో ఉన్న మున్సిపల్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పిల్లలకు పోలియో చుక్కలు వేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు పుట్టిన పిల్లల నుంచి ఐదు ఏళ్ళలోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పక వేయించాలని, అలా వేయించడం వలన పిల్లలకు పోలియో రాకుండా కాపాడగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంస్య పతకాన్ని సాధించిన పూర్ణశ్యామల



పెద్దాపురం : ఈనెల 18, 19 తేదీలలో విశాఖలో 39వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2020 నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అన్ని జిల్లాల నుండి అథ్లెటిక్ క్రీడాకారులు ఇందులో పాల్గొనడం జరిగింది. అందులో భాగంగా మన తూర్పు గోదావరి జిల్లా నుండి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేయుచున్న పి.పూర్ణ శ్యామల పాల్గొన్నారు. 45+ విభాగంలో 5 కి॥మీ॥ వాకింగ్ మరియు జావ్‌విన్‌త్రో విభాగంలో పాల్గొన్నారు.

వాకింగ్‌లో గోల్డ్‌మెడల్ మొదటి స్థానానికి మరియు జావ్‌లిన్‌త్రోలో మూడవ స్థానానికి కాంస్య పతకంను సాధించారు.

## శిరస్త్రాణంతోనే ప్రాణరక్షణ

రాజాం : శిరస్త్రాణంతోనే ప్రాణరక్షణ సాధ్యమని రాజాం సిఐ గుండమోను సోమశేఖర్ అన్నారు. ద్విచక్రవాహనాలపై ప్రయాణం చేసినప్పుడు అనుకోని రీతిలో రహదారి ప్రమాదాలకు గురైతే శిరస్త్రాణం ధరించిన వారు ప్రాణాలతో బయటపడతారని చెప్పారు. రాజాం పట్టణంలో శిరస్త్రాణం ధరించడంపై వాహన చోదకులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ శిరస్త్రాణం ధరించే వాహనం నడపాలని సూచించారు. శిరస్త్రాణం ధరించి వాహనాలు నడిపిన వారిని అభినందిస్తూ పూలు అందజేశారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు శ్రీ రామ లీల తీర్థ (పరస)మహెూత్సవం

కంచరపాలెం : జివియంసి 40 వ వార్డు పరిది మర్రిపాలెం వద్ద శ్రీ రామ లీల తీర్థ (పరస) మహెూత్సవ వేడుకలు శ్రీ గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించనున్నట్లు మర్రిపాలెం గౌరీ సేవా సంఘం అద్యక్షులు సదరం గోపి నాథ్ ఒక ప్రకటనతో తెలియజేశారు . కార్యక్రమంలో బాగంగా వివిద సంస ృతిక కార్యక్రమాలతో పాటుగా సినీ ఆర్కెస్ట్రా, రేలారే రేలా, భజన బృందం, గరిడి తదితర కార్యక్రమాలు నిర్వహిస్తమన్నారు.

కార్యక్రమాన్ని పెద్ద సంక్యలో పాల్గునే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఎర్పాట్లు పూర్తి చేశామన్నారు.

## ఈనెల 26న ఉచిత మెగా వైద్య శిబిరం



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కోటవురట్ల : విశాఖకు చెందిన శ్రీసత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 26న మండల కేంద్రమైన కోటవురట్లలోని శ్రీవిద్వాన్ హైస్కూల్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ మేరకు సోమవారం కోటవురట్లలో వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాలను సేవా సంస్థల ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెగా వైద్య శిబిరంలో ఎముకల కీళ్ల వ్యాధులు, గుండెజబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధులు, కంటి జబ్బులు, దంత వ్యాధులు, స్త్రీలకు సంబంధించిన వ్యాధులకు సంబంధించిన వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను ఉచితంగా అందజేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## సిఏఏ పై అవగాహన కార్యక్రమం



విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ నగర కార్యాలయంలో సోమవారం నగర పదాధికారుల సమావేశం జరిగింది. నగర అధ్యక్షులు ఎం.రవీంద్ర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్యదర్శి సాగి కాశీవిశ్వనాథ రాజు విచ్చేశారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు రవీంద్ర మాట్లాడుతూ సిఎఎ పై అవగాహన కల్పించేందుకు జన జాగరణ అభియాన్‌లో భాగంగా ఈనెల 4వ తారీఖు నుండి గృహ సంపర్క కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి సిఎఎ గురించి వివరిస్తున్నామని, ఈ కార్యక్రమం ఈనెల 30వ తేదీ వరకు కూడా జరుగుతుందని తెలియజేసారు. ఇటీవల జరిగిన వార్డుల పునర్విభజన గురించి చర్చించారు. రాష్ట్ర కార్యదర్శి సాగి కాశీవిశ్వనాథ రాజు మాట్లాడుతూ సిఎఎ గురించి ప్రతి వ్యక్తికి అవగాహన కల్పించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వార్డుల పునర్విభజన శాస్త్రీయంగా జరగలేదని, ఈ విభజనను పునఃపరిశీలించవలసిందిగా అధికారులను కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్‌విఎస్. ప్రకాష్ రెడ్డి, జిసి నాయుడు, విజయానంద రెడ్డి, మాదేటి కనకా రావు, సారిపల్లి సత్యనారాయణ, ఎన్.సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## భాజపా, జనసేన కలయిక రాష్ట్ర రాజకీయాల్లో చారిత్రాత్మక నిర్ణయం

భీమునిపట్నం : బారతీయ జనతా పార్టీ , జనసేన కలయిక రాష్ట్ర రాజకీయాల్లో చారిత్రాత్మక నిర్ణయమని భాజాపా నగర కార్యదర్శి వాసుపల్లి శ్రీహరి, భీమిలి అర్బన్ అధ్యక్షుడు సత్తరపు వాయునందనరావు లు అన్నారు. స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ భాజాపా, జనసేన కలయిక నిర్ణయం ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని వారు అన్నారు .ప్రహహం లాంటి జనసేన శక్తి,గంగానది లాంటి భాజపా తో కలిసి పనిచేయాలని అనుకోవడం అభినందనీయమని చెప్పారు.ఈ పొత్తు తో రాష్ట్ర రాజకీయ చర్చ దిశ మార్చుకుంటుందని అన్నారు. ప్రజా సమస్యలపై రెండు పార్టీలు కలిసి పనిచేస్తాయనీ రానున్న స్థానిక ఎన్నికల్లో, అదేవిధంగా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కలిసి పనిచేసి అనుకున్న ఫలితాలు సాధించి ఆంధ్రప్రదేశ్ రాజకీయ ముఖచిత్రం మార్చి అధికారం చేజిక్కించుకుంటామనీ ధీమా వ్యక్తం చేశారు.

మొదటి పేజీ తరువాయి

## రాష్ట్ర స్థాయి గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లలో ఏ విధమైన లోపాలు ఉండకూడదు

ఈ నెల 25వ తేదీన ఫుల్ యూనిఫారంలతో రిహాల్సల్స్ ఉంటాయన్నారు. ప్రతీ రోజు ఉదయం, సాయంత్రం రిహాల్సల్స్ ఉంటాయని చెప్పారు. ప్రభుత్వ అభివ ృద్ధి, సంక్షేమ పథకాలపై వివిధ శకటాలు ఉంటాయని, ఇందులో రాష్ట్ర స్థాయి మరియు జిల్లా స్థాయిలో జివియంసి, విఎంఆర్డిఎ, ఐటిడిఎ, తదితర శకటాలు ఉంటాయని తెలిపారు. గణతంత్ర దినోత్సవాలకు రానున్న మంత్రులు, పార్లమెంటు, శాసన మండలి, శాసన సభ్యులు, అధికారులు, తదితరులకు వసతి, రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. నేవీ బ్యాండ్స్ రెండు, కోస్ట్ గార్డ్, నేవీ గార్డ్స్, ఎన్.సి.సి.ఉంటారని పేర్కొన్నారు. 9, 10 తరగతులకు చెందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గణతంత్ర దినోత్సవాలు వీక్షించేందుకు పి.1, పి.2 గేలరీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడులను ప్రజలు వీక్షించేందుకు ఎల్.ఇ.డి. స్క్రీన్‌లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్లు ఎల్. శివ శంకర్, వేణుగోపాల్ రెడ్డి, జివియంసి కమీషనర్ డా. జి. స ృజన, విఎంఆర్డిఎ కార్యదర్శి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## మండే అసెంబ్లీ

పకడ్బందీగా సమగ్ర విచారణ జరపాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కోరారు. దీనికి సీఎం వైఎస్ జగన్ స్పందిస్తూ.. సభాపతి నుంచి వచ్చిన ఆదేశాలను కచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. శాసనసభకు ప్రత్యేక ఐడెంటిటీ ఉంటుందని, సభాపతికి క్వాజీ జ్యుడీషియల్ అధికారాలు ఉంటాయని, స్పీకర్ జడ్జితో సమానమని పేర్కొన్నారు. ఏదైన అంశంపై విచారణ చేపట్టాలని అడిగే అధికారం స్పీకర్‌కు ఉంటుందని స్పష్టం చేశారు.

మీకు అంత ఉలుకెందుకు?

అమరావతి భూకుంభకోణాలపై విచారణ జరపాలని స్పీకర్ కోరడంతో టీడీపీ సభ్యులు సభలో గగ్గోలు చేశారు. అచ్చెన్నాయుడు తదితర టీడీపీ సభ్యులు రాద్ధాంతం సృష్టించే ప్రయత్నం చేశారు. దీంతో స్పీకర్ వారిమీద ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. సభాపతిగా విచారణ కోరే అధికారం తనకుందని, హద్దుమీరి టీడీపీ సభ్యులు మాట్లాడరాదని, హద్దుల్లో ఉండాలని మందలించారు. విచారణ జరిపించాలని కోరితే మీకెందుకు అంత ఉలుకు? అని టీడీపీ నేతలను సూటిగా ప్రశ్నించారు. ఈ అంశంపై మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ విచారణ కోరే అధికారం స్పీకర్‌కు ఉంటుందని, స్పీకర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చెప్పినవారు క్షమాపణ చెప్పాలని కోరారు. ఇలాంటి ప్రతిపక్ష నేత ఉండటం తమ ఖర్మ అని పేర్కొన్నారు.

## అమరావతిలో జరిగింది రాజధాని నిర్మాణామా? రియల్ ఎస్టేట్ వ్యాపారమా?

సంస్థలకు ఒకవిధంగా, ప్రైవేటు సంస్థలకు మరోవిధంగా భూకేటాయింపులు జరిపి.. అనేక అవకతవకలకు పాల్పడిందని విమర్శించారు. అమరావతిలోని భూములను టీడీపీ స్వాహా చేసిందని, రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి.. అన్ని ప్రాంతాల మీద భారాన్ని మోపి.. అమరావతిలో తాను, తనకు చెందిన 20, 30 మంది మాత్రమే అభివృద్ధి చెందాలని చంద్రబాబు చూస్తున్నారని, అందుకే అమరావతిలోని భూములన్ని తన గుప్పిట్లో పెట్టుకున్నారని మండిపడ్డారు.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో దుర్భరమైన పరిస్థితులు నెలకొని ఉన్నాయని,అనంతపురం జిల్లాలో అత్యల్ప వర్షపాతం నమోదవుతుందని, వానల కోసం అక్కడి ప్రజలు కప్పలకు పెళ్లిళ్లు చేస్తుంటారని తెలిపారు. అనంతపురంలోని దుర్భర కరువు పరిస్థితులను చూసి అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కంటతడి పెట్టారని, ఇక్కడి ప్రజలకు కనీసం గంజి కేంద్రాలు ఏర్పాటు చేసి ఆదుకోవాలని సూచించారని గుర్తు చేశారు. ఇక, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి ఎక్కువగా వలసలు చోటుచేసుకుంటున్నాయని, అక్కడ బతుకుదెరువు లేక, చేసుకోవడానికి పనిలేక అక్కడి ప్రజలు వలస వెళుతున్నారని, శ్రీకాకుళం మత్స్యకారులు పాకిస్థాన్‌లో పట్టుబడితే.. సీఎం జగన్ కల్పించుకొని వారిని విడిపించి.. ఇక్కడికి తీసుకొచ్చారని, వారికి ఐదు లక్షల చొప్పున సీఎం ఆర్థికసాయం అందించారని గుర్తు చేశారు.

రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు ఉన్న నేపథ్యంలో తమ ప్రభుత్వం రాజధాని పేరిట రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయబోదని బుగ్గన స్పష్టం చేశారు. వందేళ్ల తప్పులను సరిదిద్దాలనుకుంటున్నామని, ఐదేళ్లది కాదని తెలిపారు. ప్రజానామస్మరణ చేసుకుంటూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుకెళుతున్నారని చెప్పారు.

## రాజధాని రైతుల హామీలన్నీ నెరవేరుస్తాం

ఇవ్వాలని నిర్ణయించామన్నారు. అలాగే ప్రతి ఏటా జరీబు భూమికి రూ.5వేలు, మెట్టభూమికి రూ.3వేలు పెంచాలని గతంలో నిర్ణయించారని, ఈ యాన్యునిటీని 10 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలకు పెంచుతూ నిర్ణయించామని చెప్పారు. 10 ఏళ్ల తర్వాత జరీబు భూమికి ఇచ్చే యాన్యునిటీ రూ.1 లక్ష రూపాయిలు, మెట్ట భూమికి రూ.60 వేలు అవుతుందన్నారు. ఇప్పుడు ఒప్పందం ఉన్న 10 ఏళ్ల తర్వాత వచ్చే ఐదేళ్ల పాటు కూడా ఇదే రీతిలో యాన్యునిటీని చెల్లిస్తామని స్పష్టం చేశారు.

## కమ్మ సామాజికవర్గానికి పిలుపు..

తరలించాలనే నిర్ణయంపైనా కుల రాజకీయాలు చేస్తే ఎలా? గతంలో విశాఖలో ఎన్నికైనవారంతా కమ్మవాళ్లు కాదా? రాజధాని తరలింపు వల్ల కమ్మవాళ్లకు ఏ ఇబ్బందీ రాదు. ఇకపోతే వైజాగ్ లో ఉన్న డాల్ఫిన్ హెూటల్ కమ్మవాళ్లు పెట్టిందే.. దస్ పల్లా హెూటల్ మాదే.. నోవాటెల్, బ్రాండ్ వే హెూటళ్లతోపాటు.. 80 శాతం థియేటర్లు.. హుందాయ్ షోరూమ్ లు.. నారా లోకేశ్ తోడల్లుడికి చెందిన గీతం యూనివర్సిటీతోపాటు వైజాగ్‌లో ఉన్న విద్యా సంస్థలన్నీ కమ్మవాళ్లవే.. సినిమా స్టూడియోలు, హాస్పిటళ్లు.. వైజాగ్‌లో ఉన్న వ్యాపార సంస్థల్లో 50 శాతాకిపైగా కమ్మవాళ్లవే. కమ్మసోదరులారా.. రాష్ట్రంలో ఉన్న కమ్మసోదరులు ఎవరూ కూడా చంద్రబాబు మాటలు నమ్మొద్దు. కమ్మవాళ్లకు నష్టం చేసే పనిని సీఎం జగన్ చేయబోరు. ఎక్కడికెళ్లినా వ్యాపారాలు, ఉద్యోగాలు చేయగలం మనం. జగన్ కు కులపిచ్చే ఉంటే రాజధానిని కడపలోనో, కర్నూలుకో తరలించేవారుకదా. ఇప్పుడు మనకు రెండు రాజధానులు వచ్చాయి. ఎక్కడికైనా మనం వెళ్లొచ్చు. చంద్రబాబు తన రాజకీయాల కోసంమే జాతి ప్రయోజనాలతో ఆడుకుంటున్నాడు. ఈ రాష్ట్రంలో మిగతావాళ్లకన్నా కమ్మవాళ్లే చంద్రబాబును ఎక్కువగా నమ్ముతారు.. అది తెలుసుకాబట్టే ఆయన రోడ్లమీదికొచ్చి అరెస్టుల డ్రామాలు చేస్తున్నారు.

రాజధానిని అమరావతిలోనే ఉంచాలని రెండు జిల్లాల ఎమ్మెల్యేలు సీఎం జగన్ ను బెదిరించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. అయ్యా.. బెదిరిస్తే భయపడటానికి ఆయన(జగన్) చంద్రబాదు కాదుగా. అయినా మేమెందుకు బెదిరించాలి? తాను ఏది చెప్పినా వింటారన్న దుస్థితిలో ప్రజలు ఉన్నారనుకోవడం చంద్రబాబు మూర?ంత్వం. ఎన్నికల టైమ్ లో ఆయనిచ్చిన బిల్డప్ ను ప్రజలు నమ్మి ఉంటే జగన్ సీఎం ఎలా కాగలిగేవారు? ప్రజలు అన్నీ ఆలోచించే ఓటేస్తారు. మనం రెచ్చగొడితేనో, జోలెపట్టి నాటకాలాడితేనో సింపతీ రాదు. పాపాల భైరవుడు లాంటివాడు అడుక్కుతింటే జనం ఆనందపడతారు.. వీడెన్ని పాపలు చేస్తే ఆఖరికి ఏం ఖర్మ పట్టిందనే అంటారు తప్ప జాలి చూపించరు. విజన్ 2020 సాధించారు విజన్ 2020 అని చెప్పారు.. ఇప్పుడు 2054 అని అంటున్నారు. ఐదేళ్లలో ఏం చేస్తామో చెప్పాలిగానీ తర్వాతి సీఎంలు కూడా ఏం చెయ్యాలో చంద్రబాబే డిసైడ్ చేస్తే ఎలా? మొన్న ఎన్నికల్లో 23 సీట్లు గెలిచారు. అందులో ఇద్దరు ఆయన్నివదిలేశారు. బాబు కాకుండా టీడీపీలో 20 మంది మిగిలారు.

ఇవాళ తేదీ కూడా జనవరి 20. ఆయన నాలుగు దశాబ్దాల చరిత్రను కలుపుకుంటే 2020 సరిగ్గా సరిపోతుంది.”

## బాబు.. ప్రతిపక్షనేతనా.. లేక పనికిమాలిన నేతనా?

2020 ఏంటో అమరావతి కుంభకోణంతోనే తేటతెల్లమైందని రోజా అన్నారు. చంద్రబాబుది 420 విజన్ అని ఎద్దేవా చేశారు. రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన చట్టసభలను అడ్డుకోవడం, అల్లర్లు స ృష్టించడమే చంద్రబాబు విజనా? అని ఆమె ప్రశ్నించారు. కేవలం 20 మంది శాసనసభ్యులతో.. 20 గ్రామాలను అడ్డుపెట్టుకుని రాజకీయం చేస్తున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మంగళగిరిలో వేలకోట్ల ఖర్చుపెట్టినా తన కుమారుడు నారా లోకేష్‌ను గెలిపించుకోలేకపోయారని, ఇంతకంటే రెఫరెండమ్ ఇంకేముంటుందని వ్యాఖ్యానించారు. సీఎంగా ఉండి అమరావతిలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ పేరుతో పెద్ద ఎత్తున భూములు కొనుగోలు చేశారని విమర్శించారు. చంద్రబాబు ప్రతిపక్షనేతనా లేక పనికిమాలిన నేతనా అని రోజా నిలదీశారు. సోమవారం అసెంబ్లీ సమావేశాలకు ముందకు రోజా మీడియాతో మాట్లాడుతూ.. ‘ఐదేళ్లలో అమరావతిలో ఒక్క శాశ్వత భవనం కూడా కట్టలేకపోయారు. జీఎన్‌రావు, బీసీజీ కమిటీలపై లోకేష్ అసభ్యకరంగా మాట్లాడారు. రాజధానిపై టీడీపీ నేతలు సిగ్గులేకుండా అసత్యాలు మాట్లాడుతున్నారు. గత ఐదేళ్ల కాలంలో చంద్రబాబు రాయలసీమకు చేసింది ఏమీలేదు.

రాయలసీమ ద్రోహి. వెనుకబడిన ప్రాంతాల అభివ ృద్ధిని అడ్డుకుంటే చంద్రబాబు, టీడీపీకి పుట్టగతులు లేకుండాపోతాయి. అన్ని ప్రాంతాలను అభివ ృద్ధి చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు వెళ్తున్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం అని చెప్పుకునే చంద్రబాబుని, 40 ఏళ్ల సీఎం జగన్ అడుక్కునే గతిపట్టించారు. ప్రజల అభీష్టం మేరకు అభివ ృద్ధి వికేంద్రీకరణ జరుపుతున్నాం. ప్రజల రాజధానిని నిర్మిస్తాం’ అని అన్నారు.

## ఘనంగా ముత్యమాంబ అమ్మవారి తీర్థమహోత్సవం



చోడవరం: మండలంలోని గజపతినగరం గ్రామ ప్రజల ఆరాధ్యదైవం ముత్యమాంబ అమ్మవారి తీర్థమహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి అమ్మవారికి పసుపు, కుంకుమలు, దూపదీప నైవేద్యాలతో విశేష పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం తీర్ధ మహోత్సవంలో స్థానిక మహిళలచే కోళాటాల ప్రదర్శన జరిపారు. రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మాజీ జెడ్.పీటీసీ సభ్యులు కనిశెట్టి మత్స్యరాజు, గ్రామ మాజీ సర్పంచ్‌లు కనిశెట్టి రామునాయుడు, మళ్ళ శ్రీనివాసరావు,గ్రామ పెద్దలు జుత్తాడ సోమేశ్వరరావు, శరగడం జగ్గారావు, కనిశెట్టి దుర్గ నాయుడు, గోవాడ షుగర్ ఫ్యాక్టరీ కార్మిక యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు, కనిశెట్టి నాగరాజు తదితరులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## ఆనందోత్సాహాల మధ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల కలయిక



చోడవరం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1997-2000 సంవత్సరంలో డిగ్రీ చదువుకున్న పూర్వ విద్యార్థుల కలయిక ఆదివారం అత్యంత ఉత్సాహభరితంగా సాగింది. డిగ్రీ పూర్తి చేసి 20 ఏళ్ళ అనంతరం కుటుంబ సమేతంగా కలసి ఒకరికొకరు కలుసుకుని చిననాటి జ్ఞాకాలను గుర్తు చేసుకుని ఒకరికొకరు ఆలింగనం చేసుకున్నారు. మూడేళ్ల క్రితం మరణించిన తమ సహచర విద్యార్ధి కొండలరావును సంస్మరించుకుని తమ కుటుంబానికి సానుభూతి తెలిపారు. అలాగే ఇటీవల విద్యుత్ ప్రమాదానికి గురైన తమ స్నేహితుడు సూర్య పరిస్థితి అడిగి తెలుసుకుని తమ వంతు ఆర్ధిక సహాయ సహాకారాలు అందించేందుకు నిర్ణయించుకున్నారు. అనంతరం ఆట,పాటలతో సందడి చేశారు. ముఖ్యంగా చదరం రమేష్, దేవానంద్‌ల మిమిక్రీ అలరించింది. ఆత్మీయ కలయికకు కృషి చేసిన ఎన్.రమణ బాబు, త్రినాద్ తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 40 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## అందరం ఒకే కుటుంబంలా పనిచేద్దాం

- ఘనంగా విశాఖ డెయిరీ ట్రస్ట్ సి.ఈ.వో జన్మదిన వేడుకలు
- తండ్రి తులసీరావు బాటలో రైతు శ్రేయస్సుకు కృషి
- ట్రస్ట్ సి.ఈ.వో ఆడారి ఆనంద్ కుమార్



చోడవరం: విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి తులసీరావు కుమారులు ట్రస్ట్ సి.ఈ.వో ఆడారి ఆనంద్ కుమార్ జన్మదిన వేడుకలను చోడవరం లక్ష్మమ్మతల్లి ఆలయం ఆవరణలోని ఏ.సి కళ్యాణ మండపంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. డెయిరీ డైరెక్టర్లు దాడి గంగరాజు, గేదెల సత్యనారాయణ తదితరుల ఆధ్వర్యంలో ఆనంద్ కుమార్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్‌కు శాలువాలు, గజమాలతో సత్కరించి పుట్టిన రోజు కేక్ కటింగ్ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తండ్రి తులసీరావు బాటలోనే రైతు శ్రేయస్సుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డికి రైతుల సమస్యలు వివరించడం జరిగిందని, రైతు సంక్షేమానికి సంబంధించి ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారన్నారు. గ్రామీణ ప్రాంతం వారికి మరింత మెరుగైన వైద్యం అందించేందుకు చోడవరంలో మెడికల్ స్టోర్ అందుబాటులో ఉంచడంతో పాటు వారంలో రెండు మూడు రోజులు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు నిష్ణాతులైన వైద్యులను అందుబాటులో ఉంచుతామన్నారు. అత్యవసర సమయాలలో చోడవరం ప్రజలు వినియోగించేందుకు అంబులెన్సును ఉంచుతామన్నారు. అనతరరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. స్థానిక సి.హెచ్.సి రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షుగర్ ఫ్యాక్టరీ మాజీ ఛైర్మన్ దొండా కన్నబాబు, వై.సీ.పీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడువాక సత్యారావు, మండల పార్టీ అధ్యక్షులు పల్లా నరసింగరావు, కాంద్రేగుల డేవిడ్, శరగడం సిమ్మునాయుడు,రిటైర్డు తహసీల్దారు పెంటకోట అప్పలనాయుడు, బొడ్డేడ సూర్యనారాయణ, పినపోలు వెంకటేశ్వర్లు,జెట్టి సత్యారావు,పిల్లా సూర్యనాయణ, చోడవరం ఏరియా మేనేజర్ జి.రాము,సూపర్‌వైజర్లు అర్జునరావు, పెంటకోట అప్పారావు,దాడి రామారావు, దాడి సింహాచలం,మళ్ల వెంకటరావు,యల్లపు విజయకుమార్,పాల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు హౌస్ అరెస్ట్



చోడవరం: తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజును చోడవరం ఎస్.ఐలు డి.లక్ష్మీనారాయణ, అదనపు ఎస్.ఐ, ఎస్.ఏ.మునాఫ్‌లు ఆధ్వర్యలో సోమవారం హౌస్ అరెస్ట్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దీక్షకు వెళ్ళకుండా ముందస్తు జాగ్రత్తలలో భాగంగా మాజీ ఎమ్మెల్యేను హౌస్ అరెస్ట్ చేశారు.

## పిచ్చిమొక్కలను తొలగించండి...పార్క్‌ను అభివృద్ధి చేయండి

గాజువాక: ఉడాకాలనీ డబల్ రోడ్డు వంటిల్లు కూడలి నుంచి కొత్తకర్ణవానిపాలెం వరకు విస్తరించి ఉన్న ఉడాపార్క్‌లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, పార్క్‌ను అభివృద్ధి పర్చి స్థానికులకు అందుబాటులోనికి తీసుకురావాలని కోరుతూ జోన్-5 జెడ్సీ శ్రీధర్‌కు జనసేన నాయకులు జగారపు శ్రీను వినతి పత్రాన్ని అందజేసారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో భాగంగా గాజువాక జోనల్ కార్యాయలంలో జెడ్సీని కలకిసి సమస్యను వివరించారు. ఈ సంధర్భంగా శ్రీను మాట్లాడుతూ ఉడాకాలనీ డబల్ రోడ్డు వంటిల్లు కూడలి నుంచి కొత్తకర్ణవానిపాలెం వరకు విస్తరించి ఉన్న ఉడాపార్క్‌లో పిచ్చి మొక్కలు పెరిగి రోడ్డుపైకి వస్తున్నాయని వాటిని తొలగించి, పార్క్‌ను అభివృద్ధి చేసి స్థానికులకు అందబాటులోనికి తీసుకురావాలని, అలాగే నూతన బ్రిడ్జి వద్ద లైట్స్ లేకపోవడం వలన ఇబ్బందిగా ఉందని కొత్తలైట్ వేయాలని కోరుతూ జోన్-5జెడ్సీకి వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. జెడ్సీ సానుకూలంగా స్పందించారని త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకురాలు రేయిరత్నం, సనపల ఢిల్లీరావు, కోన ప్రకాష్, జైదేవ్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## యువత నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

సింధియా/ములగాడ: నిరంతరం యువత తన నైపుణ్యానికి పదును పెడుతూ, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ పేర్కొన్నారు. సోమవారం మల్కాపురం సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన వలంటీర్ల అభినందన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జాతీయ సేవా పథకం వాలంటీర్లు అయిన కె.సాయి, ప్రత్యూష, ఎ.మాధురి, ఎం.లావణ్య, బి.భార్గవి,సిహెచ్‌శ్వేత, సి.హెచ్.భవాని రాష్ట్ర స్థాయిలో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన యువజన దినోత్సవ వేడుల్లో పాల్గొని యువతకు సంబంధించిన వివిధ అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకోవడం ఎంతో అభినందించదగ్గ విషయమని అన్నారు. ఇతర వాలంటీర్లు వీరిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఇ.పి.యస్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జిల్లా నుంచి 20మంది ఈ కార్యక్రమంలో పాల్గొనగా అందులో 6గురు మల్కాపురం సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలకు చెందినవారు కావడం గర్వించదగ్గ విషయమన్నారు. అక్కడ నిర్వహించిన కార్యక్రమంలో "గమ్యసాధనలో యువత ఎదర్కొంటున్న సవాళ్ళు", "నిర్మాణంలో మహిళల పాత్ర" అనే అంశాలలో జరిగిన నాటిక పోటీలలో ఉత్తమ ప్రతిభ చూపారన్నారు. అనంతరం రాష్ట్రస్థాయి యువజనోత్సవంలో పాల్గొన్న వలంటీర్లుకు ప్రశంసా పత్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం యూనిట్ -2 ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవి, యూనిట్-3 ప్రోగ్రాం అధికారి వి. అంజలీదేవి, పెద్ద ఎత్తున వలంటీర్లు పాల్గొన్నారు.

## దొంగతనాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

### విజయభాను ప్రతినిధితో క్రైం ఎస్ఐ రామణయ్య



పరవాడ : దొంగతనాలుపట్లప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ పరవాడక్రైం ఎస్ .ఐ బి.రామణయ్య అన్నారు.సోమవారము అయన విజయభానుప్రతినిదితో మాట్లడుతూ మహిళలు బంగారు నగలు ధరించి ఇంటి బయట గానీ మిద్దెమీదగాని నిద్రించకూడదు అని అన్నారు. ఇంటి తలపులు తెరచి లోపల పడుకోవద్దుఅని,ఇంటిలోపల పడుకున్నప్పుడు లోపల నుండి డోర్స్ లాక్ చేసుకోవటం మరిచిపోవద్దు తెలిపారు. ఇంట్లో వారందరు ఊరు వెల్లాల్సి వస్తే మీ విలువైన బంగారు, వెండి ఆభరణాలు, డబ్బులు బ్యాంక్ లాకర్ లో భద్రపరచాలనీఅన్నారు. బంగారు వస్తువులు మెరుగు పెడతామని ఎవరయినా మీ ఇంటికి వస్తే వారిని నమ్మవద్దు వెంటనే మాకు 100 నంబర్ కు సమచారం ఇవ్వండిఅంతేకాక ఇంటిలో శాంతి పూజలు చేస్తామని పూజలో బంగారు వస్తువులు పెట్టమని మాయగాళ్లు చెపుతారు నమ్మవద్దు , అలాంటి వారు వస్తే మాకు వెంటనె 100 నంబర్ కు సమాచారం తెలియపరచాలనీఅన్నారు.తక్కువ ధరకే బంగారం ఇస్తామని ముందు చిన్న బంగారం వస్తువు చూపించి తరువాత నకిలీ బంగారు బిస్కట్స్ , నకిలీ వడ్డాణాలు, నకిలి నకిలెస్ లు అమ్ముతారు నమ్మి మోసపోవద్దు అనితెలిపారు.బస్సుల్లో ఆటోల్లో ప్రయాణించేటపుడు మీ బంగారము , డబ్బులు పర్సులో పెట్టి బ్యాగ్ లో పెట్టినపుడు దొంగలు తోటి ప్రయాణికుల వలే నటించి మీకు తెలియకుండానే మీ బంగారం మరియు డబ్బులు దొంగిలిస్తారు కాబట్టితగుజాగ్రతలు వహించండి.మీ ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా తాళాలు వేయండి , అరిగిపోయిన తాళాలు వెంటనే మార్చుకోండి లేకపోతే దొంగలు వెరే దొంగ తాళాలతో మీ వాహనాలు దొంగిలిస్తారుఅని తెలిపారు.బ్యాంక్ నుండి డబ్బులు డ్రా చేసుకొని తీసుకొని వస్తున్నపుడు క్రింద డబ్బుల నోట్లు వేసి మీ ద్రుష్టి మళ్లించి మీ డబ్బులు, బ్యాగ్ దొంగిలిస్తారు జాగ్రత పడండిఅని అన్నారు.మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టం గల తాళం వేయించుకోండి. మీ ఇంటికి తాళం వేసి ఊళ్లకు వెళ్లే సమయంలో ఎపిపోలీసు ప్రవేశ పెట్టిన"ఎల్ హెచ్ ఎమ్ యస్ " లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టము యాప్ ను ఉపయోగించువాలనీ అని అన్నారు. వృద్దుల వంటిపై బంగారము ఆభరణాలు ఉన్నపుడు వారిని ఒంటరిగా ఇంటిలో ఉంచరాదు మరియు వారిని ఒంటరిగా బయటకి పంపరాదుఅని తెలిపారు.

ఎటిఎం కు వెళ్లినపుడు వీలైనంతవరకు ఇతరుల సహాయం తీసుకోరాదు మరియు ఇతరులకు మీ ఎటిఎమ్ పిన్ నంబర్ చెప్పవద్దు అనిఅన్నారు. బ్యాంక్ నుండి ఫోన్ చేస్తున్నాం మీ ఎటిఎమ్ పిన్ నంబర్ గాని దానిపైన గల నంబర్ గాని లేదా మీ అకౌంట్ నెంబర్ చెప్పండి అని గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి అడిగితే చెప్పకూడదు.

చెప్పినచో మీ డబ్బులు ఆన్ లైన్ లో డ్రా చేసుకుంటారుకాబట్టి తగు జాగ్రత్తలు పాటిం చండి అని అన్నారు. బస్సులలో ట్రైన్లలో అపరిచితులు ఎమైనా తినుబండా రాలు ఇచ్చినా వాటిని మీరు తినవద్దు ఎందుకనగా వాటిలో మత్తు పదార్థాలు కలిపి మిమ్ములను స్పృహ కోల్పో యేలా చేస్తారు ఆ తరువాత మీ దగ్గర గల బంగారం, డబ్బులు మరియు ఇతర విలువయిన వస్తువులు దొంగిలిస్తారు. పోలీసుల అత్యవసర సేవల నిమిత్తం "100" డైల్ ఉపయోగించుకోవాలనీ క్రైం ఎస్ ఐ బి.రామణయ్య తెలిపారు.

## భోగాపురంలో ఘనంగా ఆంజనేయస్వామి తీర్థమహోత్సవం

చోడవరం: మండలంలోని సి.భోగాపురం గ్రామంలో అభయాంజనేయస్వామి తీర్థమహోత్సవం సోమవారం సాయంత్రం ఘనంగా జరిగింది. తీర్థం సందర్భంగా ఆంజనేయస్వామికి విశేష పూజలు చేశారు. సాయంత్రం గుర్రం పరుగు పోటీలు నిర్వహించి విజేతలకు నగదు బహుమతులను అందచేశారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించండి.... ప్రమాదాల బారిన పడకండి



గాజువాక: ట్రాఫిక్ నిబంధనలు పాటించిడంవలన రోడ్డు ప్రమాదాల బారిన పడేఅవకాశం ఉండదని న్యూపోర్టు పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ ఎస్సైసన్యాసిరావు వాహనదారులకు సూచించారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సంధర్బంగా సోమవారం గంగవరం పోర్ట్ రోడ్డు వద్ద లారీ డ్రైవర్స్‌కు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తు వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా ఎస్సై సన్యాసిరావు మాట్లాడుతూ 31వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఈనెల 18నుంచి 24వ తేదీవరకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రత వారోత్సవాన్ని ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని కోరారు. అధిక స్పీడ్, హెల్మట్ ధరించకపోవడం, మద్యం సేవించి వాహనాలను నడపడం, సరైన దృవపత్రాలు లేకుండా వాహానాలను నడపడం, మైనర్ డ్రైవింగ్ తదితర ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడితే జరిమానాలతోపాటు, జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. నిబంధనలు పాటించకపోవడం వలన ప్రమాదాల బారినపడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని, దీనివలన కుటుంబం చిన్నబిన్నమైపోతుందని హెచ్చరించారు. ప్రమాదాల బారిన పడకుండా ట్రాఫిక్ నిబంధలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యూపోర్టు పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశాఖను పరిపాలనా రాజధానిగా ప్రకటించినందుకు హర్షం -వై.యస్.ఆర్.యస్.యు



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వికేంద్రీకరణలో భాగంగా విశాఖపట్టణాన్ని పరిపాలనా రాజధానిగా ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ వై.యస్.ఆర్. స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో వై.యస్.ఆర్. విగ్రహానికి పూలమాల వేసి అనంతరం పాలాభిషేకం నిర్వహించటం జరిగింది. అనంతరం ఏ.యూ. నుంచి సిరిపురం వరకు భారీ ర్యాలీ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అకడమిక్ డీన్ ప్రొ॥వెంకట్రావు హాజరై, ఆయన మాట్లాడుతూ వికేంద్రీకరణలో భాగంగా విశాఖపట్టణాన్ని పరిపాలనా రాజధానిగా ప్రకటించడం హర్షనీయమని అన్నారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధికి పాటుపడిన ఏకైక వ్యక్తి వై.యస్. జగన్‌మోహన్ రెడ్డి. క్యాబినెట్‌లో తీర్మానాన్ని హర్షం వ్యక్తం చేస్తున్నామని, ఉత్తరాంధ్ర ప్రజలందరికి ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు.

అనంతరం వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బి.కాంతారావు మాట్లాడుతూ తరతరాలుగా ఉత్తరాంధ్ర ప్రాంతం సామాజిక, రాజకీయంగా వెనుకబడిన ప్రాంతమని, ఉత్తరాంధ్ర అభివృద్ధి గురించే ఆలోచించిన ఏకైక రాజకీయ పార్టీ, ఏకైక ముఖ్యమంత్రి వై.యస్. జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. ఈ రోజు క్యాబినేట్ పరిపాలనా రాజధానిగా ప్రకటించటంపై హర్షం వ్యక్తం చేస్తున్నాము. తద్వారా ఉత్తరాంధ్ర ప్రజలు చెన్నై, ముంబాయి, ఢిల్లీ, బెంగుళూరు, కలకత్తా వలసలు ఆగిపోయి, ఉత్తరాంధ్ర ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు.

తెలుగుదేశం పార్టీ తన సామాజిక వర్గం కోసం, తన బినామీల కోసం, తన సామాజిక వర్గ భూములకోసం కృత్రిమ ఉద్యమం చేయటం దారుణమన్నారు.

రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ప్రజలు భూస్థాపితం చేస్తారన్నారు.

ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.సి.పి. విద్యార్థి విభాగం, విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు బి.కాంతారావు, ఏ.యూ. అధ్యక్షులు బి.మోహన్ బాబు, రాష్ట్ర కార్యదర్శులు ఎం.కళ్యాణ్, బి.జోగారావు, విద్యార్థి నాయకులు సి.హెచ్.క్రాంతికిరణ్, సాయిక్రిష్ణ, ప్రసాద్, శివ, తరుణ్, రామ్‌తేజ, లీలాకృష్ణ, త్రినాధ్, ప్రొఫెసర్లు పేటేటి ప్రేమానందం, ప్రొ॥షారన్‌రాజు, ప్రొ॥సిద్దయ్య, నాన్‌టీచింగ్ స్టాఫ్:బాబా, లక్ష్మణ్‌బాబు, త్రినాధ్‌రెడ్డి, లక్ష్మణ్‌రెడ్డి, మంగరాజు మరియు అధికసంఖ్యలో విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యసేవలకోసం సీయం రిలీఫ్ ఫండ్ అందజేత



గాజువాక: వ్యాధులతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని పేదలకు మెరుగైన వైద్యం సేవలకోసం సియం రిలీఫ్ ఫండ్ ద్వారా నిధులు అందజేయడం జరుగుతుందని వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్ తెలిపారు. సోమవారం జీవీయంసీ 61వ వార్డు గొంతినవానిపాలెం కి చెందిన సుగ్గు శ్రీవాణి అనారోగ్యంపాలైంది. దీంతో మెరుగైన వైద్యసేవల కోసం సీయం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.60000 చెక్కును దేవన్ అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా దేవన్ మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యంతో ప్రతీ ఒక్కరూ జీవించాలనే సంకల్పం తో సి.యం.

ఫండ్ ద్వారా నిధులను అందజేయడం జరుగుతుందని అన్నారు. బాదితులు తమవద్దకు సమస్యను తీసుకురావడంతో సి.యం. దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని దీంతో సి.యం. స్పందించి బాధితురాలుకు ఈ చెక్కును మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు భూపతిరాజు సుజాత, వాసుగౌడ్, రెడ్డి జగన్నాధం, మల్ల సోమేశ్, కటికల కల్పన, కొల్లి దేముడు, పుర్రి సత్యన్నారాయణ, రవికుమార్, శివ, కర్రిపెంటారావు, సతీష్, ధనుంజయరావు, కొల్లి ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్య పరిష్కారానికి కృషి: పశ్చిమ వైకాపా కన్వీనర్ మళ్ళ



సింధియా/ములగాడ: జీవీయంసీ 47వ వార్డు ములగాడ హౌసింగ్ బోర్డు కాలనీ ప్రాంతంలో వల్లీ దేవసేన సమేత సుబ్రమణ్యం ఆలయం వద్ద నెలకొన్న భూమి వివాదం పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే , పశ్చిమ వైకాపా కన్వీనర్ డా. మళ్ళ విజయప్రసాద్ హామీ ఇచ్చారు. ఆలయం సమీపంలో ఒక ప్రవేటు కళాశాలకు చెందిన స్థలం ఉంది, అయితే ఆలయం కమిటీ గోడ కట్టడంతో కళాశాల యాజమాన్యం దానిని కూల్చివేసింది. అయితే విషయాన్ని స్థానికులు మళ్ళ దృష్టికి స్థానికులు తీసుకువెళ్ళడంతో సోమవారం సంఘటన స్థలం వద్దకు ములగాడ తహాశీల్దార్ రమామణితో మళ్ళ చేరుకొని సమస్యపై ఆరా తీసారు. కళాశాల యాజమాన్యం చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా వార్డు అధ్యక్షుడు పుర్రిసురేష్, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.


**ఉత్తర రైల్వే**

టెండరు నోటీసు నెం. 05/2019-2020 తేది: 18.01.2020

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి ద్వారా టెండర్ల ఆహ్వానం**

డిప్యూటి. చీఫ్ మెటీరియల మేనేజర్, ఉత్తర రైల్వే, స్టోర్ డిపోట్ మెకానికల్, వర్క్‌షాప్, అమృత్‌సర్ కొరకు భారతరాష్ట్రపతి తరపున దిగువ ఐటమ్‌ల సరఫరా కొరకు టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

| క్ర.సం. | టెండరు నెం. | వివరణ | పరిమాణం | ధరావత్తు సొమ్ము రూ.ల్లో | టెండరు డాక్యుమెంట్ల ఖరీదురూ.లో | గడువు తేది |
|---|---|---|---|---|---|---|
| 01. | 62205017 | బివిసిఎమ్ వాగన్ కొరకు కాస్‌నబ్ బోగీకు ఎనెక్జర్-ఎతో పూర్తి వివరణతో ఆర్‌డిఎస్‌ఓ స్పెసిఫికేషన్ నెం: డబ్ల్యూడి-17-కాస్‌నబ్-2 2 హెచ్‌ఎస్-బోగీ-92 (రివిజన్3) సవరణ నెం. 5 సంచిక సెప్టెంబర్ 2016లో ఇవ్వబడినది | 52 నెం.లు | 324320/- | 0.00 | 05.03.2020 |

గమనిక : పూర్తి వివరాలను ఐఆర్ఇపిఎస్ సైట్ www.ireps.gov.in లో డౌన్ లోడ్ చేసుకొనవచ్చును. ఇ-టెండర్ల పద్ధతి ద్వారా టెండర్లో పాల్గొనదలచిన సంస్థలు తమను పై వెబ్‌సైట్ నందు ఎలంక్ట్రానికలీ నమోదు చేసుకొన వలెను. ఇందు కొరకు వారు భారతప్రభుత్వ ఐటి చట్టం 2000 ప్రకారం ఆమోదిత సర్టిపైయింగ్ సంస్థలనుండి క్లాస్ III డిజిటల్ సర్టిపికెట్ (ఒక వేళ ఇప్పటివరకు పొందని ఎడల) పొందవలెను. ఇ-టెండరు పద్ధతిలో మ్యాన్యువల్ ఆఫర్లను ఆమోదించబడవు.

ఫ్యాక్స్ నెం.: 0183-2563308 ఇ-మెయిల్: asrnrstore@gmail.com

185/2020

వినియోగదారులకు చిరునవ్వుతో సేవలు

విజయభాను

## సంపాదకీయం

### మనుగడకే ముప్పు

ప్రపంచాన్ని వేధిస్తున్న ప్రధానమైన ముప్పు ఏమిటి? విధాన నిర్ణేతలకు, నిపుణుల కు సాధారణంగా ఆర్థిక సమస్యలే ప్రధానంగా కనిపిస్తాయి. కానీ వచ్చే వారం స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ప్రపంచ ఆర్థిక శిఖరాగ్ర సమావేశం జరుగబోతున్న నేపథ్యంలో విడుదలైన సర్వే ఫలితాలు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. ప్రపంచ ఆర్థిక వేదిక 2006లో 'గ్లోబల్ రిస్క్స్ పర్సెప్షన్ సర్వే' (జీఆర్‌పీఎస్)ను నిర్వహిం చడం మొదలుపెట్టింది. వచ్చే పదేండ్లలో ఎదురయ్యే ముప్పులేమిటనే విషయమై అభిప్రాయ సేకరణ జరిపింది. ప్రతిసారి ఈ సర్వేలో ఆర్థిక పరమైన ముప్పులే ఎక్కువగా గుర్తింపు పొందేవి. ఈ సారి కూడా పలువురు అనేక విధాల ముప్పుల ను ఏకరవు పెట్టారు. కానీ ఈ సారి అగ్రభాగాన నిలిచిన ఐదు ముప్పులు ఏదో విధంగా వాతావరణ మార్పు, పర్యావరణ విధ్వంసంతో సంబంధం ఉన్నవే కావ డం విశేషం. వాతావరణ వైపరీత్యాలు ఆస్తులకు, మౌలిక వసతులకు, మానవుల ప్రాణాలకు నష్టం కలిగిస్తాయనేది మొదటిది. వాతావరణ మార్పునకు అనుగుణం గా ప్రభుత్వాలు, వ్యాపారాలు మార్పు చెందలేవనేది రెండవది. మానవ తప్పిదాల వల్ల జరిగే ప్రక ృతి విధ్వంసాలు మూడవది. జీవ వైవిధ్యానికి ప్రమాదం ఏర్పడటం వల్ల మానవులకు, పరిశ్రమలకు వనరుల కొరత ఏర్పడుతుందనేది నాలుగవది. ప్రక ృతి బీభత్సాల ముప్పు ఐదవది. ప్రపంచవ్యాప్తంగా వైపరీత్యాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వాలు, కార్పొరేట్ సంస్థలు పర్యావరణ పరిరక్షణవైపు ద ృష్టి సారించక తప్పడం లేదని ఈ సర్వే ఫలితాలు సూచిస్తున్నాయి. వ్యాపార సంస్థలలో క్రియాశీల పాత్ర వహించేవారు చాలా మంది వాతావరణ మార్పుపైనే ద ృష్టి పెట్టడానికి పలు కారణాలున్నాయి. పర్యావరణ విధ్వంసం సాగి తే తమ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందనే స్ప ృహ యువతలో ఎక్కువగా చోటుచేసుకున్నది. పలు దేశాలలో పర్యావరణ పరిరక్షణ ఉద్యమాలలో యువత ముందుంటున్నారు. వాతావరణ మార్పు ప్రభావం వల్ల పర్యావరణం ఎట్లా దెబ్బ తింటున్నదనేది ఇటీవలి కాలంలో శాస్త్రవేత్తలు పరిశోధనలు చేసి బయట పెడుతు న్నారు. భూమి వేడెక్కడం, సముద్రమట్టాలు పెరుగడం మొదలైన సమాచారమం తా అందరికి సులభంగా లభిస్తున్నది. ఇటీవలి కాలంలో ప్రక ృతి వైపరీత్యాలు వారి అనుభవంలోకి రావడం మరో కారణం. ఆస్ట్రేలియా పాదలం టుకున్న తీరు స్థానిక ప్రజలు గమనించి నాయకులపై ఆగ్రహం ప్రదర్శించారు. బెల్జియం, ఫ్రాన్స్, జర్మ నీ, లగ్జంబర్గ్, నెదర్లాండ్స్, యూకే తదితర దేశాలలో వేడిగాలులు, కెనెడా, చిలీ, స్పెయిన్, అమెరికా మొదలైన దేశాలలో కార్చిచ్చులు, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి దేశాలలో కరువు పరిస్థితులు ఆయా దేశాల ప్రజలను ఆందోళనకు గురి చేశాయి. కార్పొరేట్ సంస్థలు లాభాల కోసం ఇష్టారీతిన వ్యవహరిస్తుంటే ఇంతకాలం అడిగే వారు లేరు. కానీ ప్రజలలో స్ప ృహ పెరిగింది. కంపెనీలలో షేర్లు కొనేవారు నైతిక కోణంలో ఆలోచిస్తున్నారు. వినియోగదారులు తాము కొంటున్న వస్తువు ఏ విధం గా తయారైందనేది తరచి చూస్తున్నారు. ప్రభుత్వాల మీద, కంపెనీల మీద ఒత్తిడి పెరుగుతున్నది. ప్రజలలో చైతన్యం పెరుగడంతో కార్పొరేట్ సంస్థలలో చలనం మొదలైంది. వాతావరణ మార్పు ప్రభావం తమ వ్యాపారాలపై కూడా పడుతుం దనే గ్రహింపు కూడా కొంత ఉన్నది. అందుకే ప్రపంచ ఆర్థిక సంస్థకు హాజరు అయ్యేవారి ఆలోచనా ధోరిణిలో ఈ మాత్రం మార్పు కనిపిస్తున్నది. మానవాళిని వేధిస్తున్న సమస్యలు తక్కువేమీ లేవు. ప్రక ృతి ప్రసాదించిన వనరుల ను పొదుపుగా ఉపయోగించుకుంటూ, అభివ ృద్ధి ఫలాల సమపంపిణీ జరుపుకుం టే ఎటువంటి సమస్యలు ఉండవు. కానీ మానవ నైజం మూలంగా సమాజమూ, ప్రక ృతి తీవ్ర క్షోభకు గురవుతున్నాయి. కొంతకాలంగా ఆర్థిక వ ృద్ధి మందగించిం ది. ఆర్థిక అసమానతలు పెరిగిపోయాయి. భౌగోళిక ఉద్రిక్తతలు పెచ్చరిల్లుతున్నా యి. వివిధ దేశాలలో ప్రజాస్వామిక వ్యతిరేక పోకడలు పెరిగాయి. జాత్యహంకార ఉద్యమాలు రగులుతున్నాయి. తాజా సాంకేతిక ఆవిష్కరణలు కొన్ని సమస్యలను పరిష్కరించడంతో పాటు మరికొన్ని చిక్కులను కూడా తెచ్చిపెట్టవచ్చు. భూగో ళంపై మానవాళి మనుగడకే ముప్పు వాటిల్లిన తర్వాత ఇక గొడవలు పడటానికి కూడా మనుషులు మిగిలిఉండరు. అందువల్ల ప్రపంచ దేశాలు తమ సమస్యలను పరిష్కరించుకుంటూనే, పర్యావరణ పరిరక్షణ కోసం అధిక ప్రాధాన్యం ఇవ్వడం తక్షణావసరం. త్వరలో ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశం పర్యావరణ పరిరక్షణపై పూర్తి స్థాయిలో ద ృష్టి సారించాలె. మితిమీరిన కార్పొరేట్ సంస్థల లాభాపేక్ష పర్యా వరణ విధ్వంసానికి కారణమనడంలో సందేహం లేదు. ఈ కార్పొరేట్ శక్తులకు రాజకీయ నాయకత్వాలు అండగా నిలుస్తున్నాయి. అందువల్ల పర్యావరణ విధ్వం సానికి ఆర్థిక విధానాలే దారితీస్తున్నాయని గుర్తించినప్పుడే ఈ ముప్పులకు మూలాలు అర్థమవుతాయి. ప్రపంచ ఆర్థిక వేదికను వాతావరణ మార్పు ప్రమా దాన్ని ఎదుర్కొనడానికి ఉపయోగించుకోవడం విజ్ఞుల కర్తవ్యం.

## ఆర్.కె.బీచ్‌లో రాష్ట్రస్థాయి రిపబ్లిక్ ఉత్సవాల నిర్వహణ పనులను పరిశీలిస్తున్న కమిషనర్



విశాఖపట్నం : 26 న విశాఖ బీచ్ రోడ్డు నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమ వారు నిర్వహించ తలపెట్టిన గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను కమిషనర్ జివియంసి ఇంజ నీరింగ్, పారిశుధ్య శాఖలకు చెందిన అధికారులు మరియు జోన్-2 అధికారులతో కలసి బీచ్ రోడ్డు నందు మరియు వివిధ స్థలాలను పరిశీలన చేసినారు. అందులో భాగంగా ఇంజనీరింగ్ శాఖ అధికారు లకు సూచనలు చేస్తూ, బీచ్ రోడ్డునందు, పార్కింగ్ స్థలముల వద్ద రోడ్లు మరమ్మతులు, ముఖ్యంగా ముఖ్య అతిధులు వచ్చే రోడ్ల మీద ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సభకు హాజరైన ప్రముఖులకు మంచినీరు సరఫరా బీచ్ రోడ్డు నందు విద్యుత్ లైట్లు అన్నియు వెలిగేటట్లు చూడవలెనని, పుట్‌పాత్‌లను రంగులతో అలంకరించ వలెనని, బీచ్ రోడ్డులోగల విగ్రహాలను సుందరంగా ఉంచవలెనని ఆదేశించారు. జివియంసి ప్రధాన వైద్యాధికారి డా.కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, జోన్-2 జోనల్ కమిషనర్ మరియు అసిస్టెంటు మెడికల్ ఆఫీసర్‌ను ఆదేశిస్తూ, బీచ్‌రోడ్డు నందుగల మరుగుదొడ్లు అన్నియు పరిశుభ్రంగా ఉంచి, ఉత్సవంలో పాల్గొనే వారికి ఉచి తంగా అందుబాటులో ఉంచవలెనని మరియు బీచ్‌రోడ్డు నందు, పార్కింగ్ స్థలాలలో, ఇతరత్రా కూడలిలో కూడా ఎటువంటి పారిశుధ్యం అసౌకర్యం తలెత్తకుండా నిరంతరం జాగ్రత్తలు తీసుకోనవలెనని ఆదేశించి యున్నారు.

క్షేత్ర స్థాయి పర్యటనలో జివియంసి పర్యవేక్షక ఇంజనీర్లు కె.వేణుగోపాలరావు, పి.శివప్రసాద రాజు, కె.శ్యాంసన్‌రాజు, రెండవ జోనల్ కమిషనర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ జోన్-2 జయరాం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు-2 సి.హెచ్ వెంకటి, ఇతర జోన్-2 అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ లేని పోలియో కేంద్రం

### - జాగ్రత్తలు తీసుకున్నా...తప్పని విమర్శలు

### - పోలియో చుక్కలు పనిచేయవంటూ ప్రజల ఆగ్రహం



కాకినాడ : తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ మురళీధర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, కాకినాడ నగరపాలక సంస్థ ఆరోగ్య విభాగం ఎంతో ప్రణాళికాబద్ధంగా పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసినా...విమర్శలు తప్పలేదు. పోలియో వ్యాక్సిన్ బాక్సు ఖచ్చితంగా నీడలోనే ఉండాల్సిన అవసరం ఉంది. పోలియో డ్రాప్స్ వేసేందుకు చిన్నారులు వచ్చినప్పుడు మాత్రమే కూలింగ్ బాక్స్ నుంచి పోలియో చుక్కలు వేయాల్సిన అవసరం ఉంది. అప్పుడే అవి బిడ్డకు పూర్తి రక్షణను ఇస్తాయి. కానీ, పోలియో కేంద్రానికే రక్షణ లేని పరిస్థితులు కొన్ని ప్రాంతాల్లో నెలకొన్నాయి. ముఖ్యంగా అత్యధికంగా పేద, మధ్యతరగతుల ప్రజలు ఉండే బర్మా కాలనీ ప్రాంతంలో ఇదే పరిస్థితి తలెత్తింది. బర్మా కాలనీలోని పాఠశాల ఆవరణలో పోలియో కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పాఠశాల పునర్నిర్మాణం కోసం ఇప్పటికే కూల్చివేశారు.

దాంతో ఆ ప్రాంతంలో నీడ కరువై, ఎండలోనే పోలియో చుక్కలు వేస్తూ అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు గడపాల్సి వచ్చింది. కనీసం టెంటు కానీ, ఇతర రక్షణ మార్గం గానీ లేనప్పటికీ, అదే ప్రాంతంలో ఇబ్బంది పడుతూ, పోలియో సిబ్బంది బాలబాలికలకు పోలియో చుక్కలు వేశారు. గతంలో పలుమార్లు ఎంతో ఉద్వేగభరితంగా అధికారులు చేసిన ప్రసంగాలు పూర్తిగా గాలికి కొట్టుకుపోయినట్టే కనిపిస్తోంది. ఎందుకంటే, పోలియో వ్యాక్సిన్ బాక్సు నీడలోనే ఉండాలి. బాలబాలికలు వచ్చినప్పుడు మాత్రమే, కూలింగ్ బాక్సు నుంచి వ్యాక్సిన్ తీయాలి. అప్పుడు మాత్రమే నిండు జీవితానికి రెండు చుక్కలు ప్రయోజనం కలిగిస్తాయి. ఎండలో మార్పు చెందినట్లయితే పోలియో చుక్కలు పూర్తిగా వ్యర్థమై, మురికినీరుగా మారిపోతుంది అన్న పరిజ్ఞానం ప్రజల్లో ఉండటంతో, వారు ఈ కేంద్రం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతేకాకుండా, తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినప్పటికీ, అంగన్‌వాడీ, ఆశా, మున్సిపల్ సిబ్బంది ఇబ్బందులు పడుతూనే, ఎండ బారిన పడకుండా, బాక్సులను అటూ ఇటూ జరుపుతూ, పోలియో చుక్కలు వేయడం గమనార్హం.

ఈ విషయంలో ఈ ప్రాంతంలో తిరిగి పోలియో చుక్కలు వేయిస్తారా లేదా అన్నది అధికారులకు ప్రజలు సంధిస్తున్న ప్రశ్నాస్త్రం. ఈ విషయంపై విచారణ జరిపి, తిరిగి పోలియో చుక్కలను వేయిస్తే, ప్రయోజనం ఉంటుందని ప్రజలు పేర్కొంటున్నారు. ఇటువంటి కేంద్రాల పట్ల ముందుచూపుతో వ్యవహరించాల్సిన అధికార యంత్రాంగం తగిన చర్యలు చేపట్టకపోవడం వల్ల విమర్శలకు దారితీస్తోంది.

## గండివానిపాలెంలో డాక్టర్ వైయస్ఆర్ పొలంబడి



అచ్యుతాపురం : మండలంలో దోసూరు పంచాయితీ శివారు గండివానిపాలెంలో సోమవారం డాక్టర్ వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారిణి జి సోని రైతులకు కొబ్బరి, అరటిలలో సర్పిలాకారపు తెల్లదోమ నివారణకు ఉపయోగించే ఇసిరియా ద్రావణాన్ని తయారుచేసుకొనే విదానాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి పి రంగాచారి , ఏఈఒ ఎం యన్ మురారి, విహెచ్‌ఏ వెంకటప్పారావు , లోకేష్ , వివిఎ రాజకుమాం , రైతులు గండి రాజు, గండి అప్పారావు , ఎస్ చిన్న క ృష్ణ , ఆర్ సత్యనారాయణ , జి కృష్ణారావు, జి నాయుడు, వి అప్పలనాయుడు తదితర రైతులు పాల్గొన్నారు.



విశాఖపట్నంను పరిపాలనా రాజధానిగా ప్రకటనకుగాను విశాఖ ఆంధ్రా యూనివర్సిటీలో వైస్సార్ విగ్రహానికి పాలాభిషేకం కార్యక్రమంలో వంశీ కృష్ణ శ్రీనివాస్, వైసీపీ శ్రేణులు బీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## విశాఖను కార్యనిర్వాహక రాజధాని గా ప్రభుత్వం ప్రకటించడాన్ని స్వాగతిస్తున్న: గాజువాక మొదటి ఎమ్మెల్యే చింతలపూడి



గాజువాక: రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నం ను కార్యనిర్వాహక రాజధాని గా ప్రకటించడం పట్ల గాజువాక మొదటి ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య హర్షం వ్యక్తం చేశారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈరోజు అసెంబ్లీ లో జరిగిన సమావేశంలో విశాఖపట్నం ను కార్యనిర్వాహక రాజధాని గా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించి కేబినెట్ ఆమోదం పొందడం పై హర్షం వ్యక్తం చేసారు. ఈ నిర్ణయం తో ఉత్తరాంధ్ర ప్రజల మనసులో చెరగని ముద్ర వేశారని, ఇది ఆచరణ లోకి వస్తే విశాఖపట్నం అంతర్జాతీయ స్థాయిలో పేరు పొందుతుందని అన్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర అభివ ృద్ధి చెందుతుందని, యువతకు ఉద్యోగ సమస్య తీరుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.గత పాలకుల వలన అన్ని రంగాలలో ఉత్తరాంధ్ర వెనుకబడి పోయిందని, దీనిని గుర్తించిన ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకోవడం చాలా ఆనందంగా ఉందని దీనికి ప్రజల తరపున క ృతజ్ఞతలు తెలుపుతున్నానని, ఉత్తరాంధ్ర ప్రజలు ముఖ్యమంత్రి జగన్ కు రుణ పడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ నాయుడు, త్రినాద్, తదితరులు పాల్గొన్నారు.

## జోన్-4 స్పందనకు 4 వినతులు



విశాఖపట్నం : జోన్-4 కార్యాలయంలో సోమ వారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి అర్జీదారులు వినతి పత్రాలు సమర్పిం చారు. ఉన్న వార్డులలో పలు సమస్య లపై జోనల్ కమి షనర్ పి.సింహాచలం నకు వినతి పత్రం అందిం చారు. వార్డుల్లో పలు సమస్యలపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధి కారులను ఆదేశించారు.



## రామాయణం: సీతాదేవి వ్యక్తిత్వం.. ప్రత్యేకత

### సంకీర్తన

' క్షమ..దయ...ధైర్యం...వివేకం...ఆత్మాభిమానం కలబోసిన ఉదాత్తమైన స్త్రీ పాత్ర సీత'. సతీ లేనిదే రామాయణం లేదు. సీత లేకుండా రాముని జీవితాన్ని అసలు ఊహించలేము. కాబట్టే రామాయణ ఇతిహాసంలో ఆమె పాత్రపై ఎందరో మహానుభావాలు మరియు మేధావులు పరిశోధనలు కూడా చేశారు. సీతలోని సుగుణాలు నేటి మగువలకు ఎంతో ఆదర్శం. ఆమె చరితం ఓ స్ఫూర్తిదాయకమైన కథాసాగరం. రామాయణంలో ఏ ఘట్టం తీసుకున్నా సీత గుణగుణాలు ప్రతి ఒక్కరికీ ఎంతో ఆదర్శప్రాయంగా నిలుస్తాయి... ధర్మమూర్తి: సీత ఒక ఇల్లాలిగా తన భర్త బాధ్యతలో, కర్తవ్య దీక్షలో తను కూడా పాలుపంచుకొని ఆదర్శ గృహిణిగా మారిన మహాసాధ్వి సీతాదేవి'. రాముడు తండ్రికి ఇచ్చిన మాటకు కట్టుబడి అరణ్యవాసానికి వెళ్లినప్పుడు తన భర్త అడుగుజాడల్లో తనూ నడిచి, అతని కష్టసుఖాల్లో పాలు పంచుకోవడానికి సిద్ధమైన ధర్మపత్నిగా తన ధర్మాన్ని నిర్వర్తించింది. దయాశీలి: పేదవారిని ఆదరించి అన్నం పెట్టాలన్న దయాగుణం గల స్త్రీమూర్తి సీత. అదే భావనతో తనింటికి మారువేషంలో బిక్షాటన వచ్చిన రావణుడికి లక్ష్మణరేఖ దాటి మరీ భిక్షం వేసిన దయామూర్తి ఆమె. తన రక్షణ కోసం పెట్టుకున్న నియమం కన్నా దానమే గొప్పదన్న నీతిని ఆమె ఈ సందర్భంలో వెల్లడిస్తున్నది. ధైర్యశాలి: పాతివ్రత్య నిరూపణ కోసం సీతను అగ్నిప్రవేశం చేయమని రాముడు అడిగినప్పుడు ధీరత్వంతో ఆ పనికి సిద్ధమైన ధైర్యశాలి సీత. రాముని మాటలు ఆమె గుండెను గాయపరిచినా సహనంతో భరించింది. తానే తప్పు చేయలేదన్న ఆమె ఆత్మవిశ్వాసం చివరికి నిందారోపణ చేసిన వారిని సైతం తలదించుకునేలా చేసింది. అభిమానవతి: సీతకు ఆత్మాభిమానం ఎక్కువ. చిత్రకూటానికి సీతారాములు వచ్చారని తెలిసి, ఆమె తండ్రి జనకుడు వారిని కలిసి వనవాసం పూర్తయ్యేదాకా మిథిలానగరానికి వచ్చి తనతో పాటు ఉండమని కోరినప్పుడు, ఆ మాటలను సున్నితంగా తిరస్కరించిన ఆత్మాభిమాని సీత. మెట్టినింటికొచ్చాక ఎన్ని విషమ పరిస్థితులెదురైనప్పటికీ తమే పరిష్కరించుకోవాలి గానీ, పుట్టింటి వారిని ఇబ్బంది పెట్టకూడన్న అభిమానవతి సీత. జంతు ప్రేమికురాలు: ప్రకృతి మీద, పశుపక్ష్యాదుల మీద ఎనలేని ప్రేమ కలిగిన స్త్రీమూర్తి సీత. అదే ప్రేమతో అందమైన జింకను తన కోసం తీసుకురమ్మని భర్తను అభ్యర్థిస్తుంది సీత. వివేకవంతురాలు: రావణాసురుడు తనను అపహరించి తీసుకెళ్లిపోతున్నప్పుడు, రాముడికి తన ఆనవాళ్లు చిక్కడం కోసం బంగారునగలను నేల మీద జారవిడిచిన వివేకవంతురాలు సీత. ప్రేమమూర్తి: సీతకు రామునిపై ఎంతటి ప్రేమానురాగాలంటే..ఆ ప్రేమలో తనను తానే మైమరిచిపోయేది. రావణుడి చెరలో బందీగా ఉండి కూడా నిత్యం శ్రీరామనామస్మరణ చేస్తూ అను క్షణం పతి క్షేమాన్ని కోరేది. చైతన్యశీలి: సీత ఎంత చైతన్యశీలి అంటే అపాయంలో కూడా భయంతో ఆమె శత్రువులకు లొంగలేదు. రావణుడు సీతను బెదిరించి, తన వశం కావాలని ఆదేశించినప్పుడు, ఒక గడ్డిపరకను అడ్డంగా పెట్టుకొని నువ్వు నాకు దీనితో సమానం అని చెప్పకనే చెప్పి అతని ధర్మహీనతను ప్రశ్నించిన ప్రజా వంతురాలామె. క్షమాగుణం: రాక్షస సంహారం తర్వాత సీతను అవోకవనం నుంచి విడిపించి తీసుకువెళ్తున్న సమయంలో, తను బందీగా ఉన్నప్పుడు ఆ వనంలో తనను మాటలతో హింసించిన రాక్షసులకు ఏ కీడు తల పెట్టవద్దని, వారు స్వామిభక్తితో తమ బాధ్యతను మాత్రమే నిర్వర్తించారని హనుమంతునితో చెప్పిన క్షమాగుణం సీత సొంతం. ఆదర్శమూర్తి: అడవిలో ఆశ్రమవాసిగా కాలం గడుపుతూ కూడా తన కుమారులను ప్రయోజకుల్ని చేయాలని ఎల్లవేళలా తపిస్తూ, వారిని కార్యసాధకులుగా తీర్చిదిద్దడం ఆమె ఉత్తమ పెంపకానికి నిదర్శనం.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

**LOSS OF PASSPORT**

I, KOLLI RAMACHANDRA RAO, S/O KOLLI VENKATA RAMANA, Residing at 35-8-3, DHANYAM PAKALA VEEDHI, MANGALAVARAPUPETA, RAJAHMUNDRY, AP PIN: 533101 hereby declare that I lost my original Passport No. A8998177, Issued on 12TH SEPT, 2000 by Passport Office, Visakhapatnam, Valid upto: 11" SEPT, 2010 while I was traveling by motor cycle from my house Dhanyam Pakala Veedhi to Rajahmundry for taking Photostat copies, I tried my level to trace, but in vain. If any one found, please contact

**9989583196**

## ఘనంగా జరిగిన క్రీస్తు సువార్త దండయాత్ర

నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని బలిఘట్టం 17, 18 వ వార్డులో అగాపే ఇవాంజకల్ చర్చి వారి ఆధ్వర్యంలో క్రీస్తు సువార్తను నిర్వహించారు. అనేక మంది క్రైస్తవులు హాజరై క్రీస్తు ప్రేమను ప్రకటిస్తూ, కర పత్రాలు పంపిణి చేశారు. ప్రతి ఇంటిని సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

**పాస్‌పోర్టు పోయినది**

నేను మొహ్మద్ జావిద్ అఖతర్ @
షేక్ జావిద్ అఖతర్
S/o. ఆఖిల్ అలీషా,
నివాసం 3-303, 9th వీధి, ఆదర్శనగర్, పాత డైరీ ఫారం, విశాఖపట్నం-40 నందు తేది 26-12-2019న మా వీధిలో గల జెరాక్స్ షాపుకి వెళుతుండగా నా పాస్‌పోర్టు నెంబర్ **G O988259** పోగొట్టుకున్నాను. దయచేసి ఎవరి కైనా దొరికినచో పై అడ్రస్‌కు తెలుపగలరు.

md.జావిద్
3-303, 9th వీధి, ఆదర్శనగర్,
పాత డైరీ ఫారం, విశాఖపట్నం-40
సెల్ నెం: 9885393901

## ఇంటింటా సర్వేలో పల్స్ పోలియో కార్యక్రమం



దేవరాపల్లి : మండలంలోని దేవరాపల్లి, వేచలం పి హెచ్ సిల పరిధిలో ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమం విజయ వంతం అయ్యింది. స్థానిక ద్రోణం రాజు సామాజిక వేదిక వద్ద మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమం అనంతరం దేవరాపల్లి, వేచలం వైద్యాధికారిణిలు ఎస్. లలితా, బి. హారిక మాట్లాడుతూ మండలంలో 90 శాతం పోలియో చుక్కలు వేశామన్నారు. మిగిలిన వారికి తమ సిబ్బంది ఇంటింటా సర్వే చేసి లక్ష్యం పూర్తి చేస్తామన్నారు. సోమవారం ఈ రెండు పి హెచ్ సి ల పరిధిలో ఇంటింటా సర్వే ద్వారా పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎస్. ముంతాజ్ బేగం, పుష్ప, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఇందిరా మార్కెట్‌ను మున్సిపాలిటీలో విలీనం చేయాలి

నర్సీపట్నం : నర్సీపట్నం ఇందిరా మార్కెట్‌ను మున్సిపాలిటీలో విలీనం చేయాలని నర్సీపట్నం పన్ను చెల్లింపుదారుల సంఘం కార్యదర్శి కె.శివనారాయణరాజు కోరారు. ఈ మేరకు సోమవారం నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సీపట్నం పురపాలక సంఘం పరిధిలో ఇందిరా మార్కెట్‌ను మండల పరిషత్ నుండి పురపాలక సంఘంలో విలీనం చేయాలని గతంలో కూడా వినతిపత్రం అందజేశామన్నారు.

కానీ ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ విషయంపై శాఖాపరమైన విచారణ జరిపి కూరగాయల మార్కెట్ నర్సీపట్నం పురపాలక సంఘంలోనికి బదలాయింపు చేయడం కోసం ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపి విలీనం చేయాలని ఆయన కోరారు.

## ఉపాధి పనుల సామాజిక తనిఖీలు

గొలుగొండ : గ్రామాల్లో స్టేట్ రిసోర్స్ పర్సన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం నుంచి 11వ విడత ఉపాధి పనులపై సామాజిక తనిఖీలు నిర్వహిస్తారని ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఒ సుప్రియ అన్నారు. ఆమె స్థానిక విలేకరులతో స్త్రీ శక్తి భవనంలో మాట్లాడుతూ సామాజిక తనిఖీలు నిర్వహణకు స్టేట్ రిసోర్స్ పర్సన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నలుగురు జిల్లా రిసోర్స్ పర్సన్ల బృందాలుగా ఏర్పడి గ్రామాల్లో 20వ తేదీ నుంచి ఉపాధి పనుల జరిగిన తీరును పరిశీలిస్తారన్నారు. 20వ తేదీన మండల కేంద్రంలో అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించి అనంతరం ఈ బృందాలు పరిశీలిస్తున్నారు.

పనుల పరిశీలనకు సంబంధించి రికార్డులను రిసోర్స్ పర్సన్ ఆదివారం స్వాధీనం చేసుకుంటారన్నారు. గ్రామాల్లో ఉపాధి పనులపై తనిఖీలు నిర్వహించిన సమయంలో కూలీలు అందరూ అధికారులుకు సహకరించాలని ఆమె కోరారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**- విశాఖ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కోటాన రాము**



సబ్బవరం : పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని విశాఖ జిల్లా వైఎస్ఆర్సిపి బిసి సెల్ అధ్యక్షులు కోటాన రాము పేర్కొన్నారు. మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయతీలో భాగమేనా ఆదిరెడ్డి పాలెం గ్రామం లోని అంగన్వాడి కేంద్రం లోని ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు కార్యక్రమం నిర్వహిం చారు. విశాఖ జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కోటాన రాము ముఖ్యఅతిథిగా పాల్గొని ఐదు సంవత్సరాలు లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు ప్రతి తల్లి అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని తద్వారా పోలియో రహిత సమాజాన్ని నిర్మించ వచ్చు అని అన్నారు.ఈ పోలియో వాదిని నిర్మూ లించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కోటాన కోటయ్య కోటాన వెంకటరమణ, బైలపూడి దేవుడు బాబు బండారు దేవుడు బాబు మరియు అంగన్వాడీలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం అమలుపై శిక్షణ



పెద్దాపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడానికి తీసుకోవలసిన జాగ్రత్తలపై పెద్దాపురం మండల విద్యాశాఖాధికారి జోసఫ్ కార్యాలయంలో కుకింగ్ హెల్పెర్స్‌కి తర్ఫీదు ఇస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పరిధిలో సుమారు 10వేల మంది పిల్లలకు సకాలంలో, ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఏ విధంగా అందజేయాలన్న విషయంపై సుమారు 65మంది మహిళలకు శిక్షణా తరగతులు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. నేటి నుండి ఈ పథకం అమలు చేయడం జరుగునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో జోసఫ్, సిఆర్‌పి మిస్-కోఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్, మహిళలు పాల్గొన్నారు.

# 200 మందికి ఉచిత హోమియో వైద్య శిబిరం



భీమునిపట్నం : స్థానిక చిన్నబజారు డచ్ రోడ్డు లో ఉన్న కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 36వ ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది రోగులకు, వైద్యులు జగన్నాథరావు, మోహనరావు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామమూర్తి, సభ్యులు, కలిగొట్ల భానోజిరావు, కలిగొట్ల శ్రీనివాస్, శ్రీను, రాంబాబు, మొకర శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలి

**ప్రముఖ సంఘ సేవకులు వానపల్లి రవికుమార్**



విశాఖపట్నం : పోలియో రహిత సమాజానికి ప్రతిఒక్కరు కృషి చేయాలని సాయి పూజా ఫౌండేషన్ ఛైర్మన్, 27 వ వార్డు మాజీ కార్పొరేటర్, ప్రముఖ సంఘ సేవకులు వానపల్లి రవికుమార్ పిలుపునిచ్చారు. పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ జోన్ 3 కార్యాలయం వద్ద పోలియో చుక్కల కార్యక్రమాన్ని రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో నివారణకు చర్యలు చేపటిన్నవారమౌ తామని, రెండు చుక్కలు నిండు జీవితాన్ని ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు.

విధిగా పోలియో చుక్కలు ప్రతి ఒక్కరు పిల్లలకు వేయిం చాలని అప్పుడే సంపూర్ణ పోలియో నివారణ సాధ్యపడుతుందని తెలిపారు. గతంతో పోలిస్తే నేడు పోలియో బాధితుల సంఖ్య గణనీయంగా తగ్గిందని, దీనికంతటికీ కారణం ప్రజల్లో చైతన్యం పెరగడం అన్నారు.

# మేధర(మహేంద్ర) సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

నర్సీపట్నం : నర్సీపట్నం శివపురం గ్రౌండ్‌లో సోమవారం మేధర(మహేంద్ర) సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో నర్సీ పట్నం, తుని, గాజువాక, రావికమతం, కోటపాడు నుండి జట్టులు పాల్గనగా మొదటి బహుమతి తుని దక్కించు కోగా, రెండో బహుమతి నర్సీపట్నం గెలుచు కుంది. గెలిచిన జట్లకు మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు అయ్యన్నపాత్రుడు తనయుడు చింత కాయల రాజేష్ బహుమతులు అందజేశారు. ఈ టోర్న మెంట్ నిర్వహించిన రొట్ట యల్లాజి, సహకరించిన రాజేష్‌కు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలియజేశారు.



బహుమతులు అందజేస్తున్న చింతకాయల రాజేష్

# మధ్యాహ్న భోజన పథకంలో నూతన మెనూ నేటి నుండి అమలు



యస్.రాయవరం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలననుసారం ఇటీవలే జనవరి9 వ తారీఖున చిత్తూరు జిల్లాలో అమ్మఒడి పథకం ప్రారంభోత్సవంలో మధ్యాహ్న భోజన పథకంలో అనౌన్స్ చేసిన నూతన మెనూ ని మంగళవారం నుండే అమలు చేయాలని డిప్యూటీ డీఈవో డి. మన్మధరావు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో మధ్యాహ్న భోజన పథకంలో నూతన మెనూ గురించి మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల భోజన నిర్వాహక కార్మికులుకు జిల్లా ఉప మరియు మండల విద్యాశాఖ అధికారులు డి.మన్మధ రావు, ఎం ఎస్ ఎన్ మూర్తి ల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని మరియు సదస్సును నిర్వహించారు.ప్రతీ పాఠశాలలోని సోమవారం నుంచి శనివారం వరకూ మెనూ ప్రకారం విద్యార్థులకు రుచి, శుచి లతో కూడిన ఆహారాన్ని వేడివేడిగా అందించాలని తెలిపారు.

## నేడు దేవరాపల్లిలో ఉచిత వైద్య శిబిరం

దేవరాపల్లి : మండల కేంద్రం దేవరాపల్లిలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు విష్ణు ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మెయిన్ స్కూల్ లో ఉదయం 9గంటలనుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఈ వైద్య శిభిరంలో ప్రముఖ వైద్య నిపుణులచే గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ, ఎముకలు, కీళ్లు, దంత పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు. విష్ణు ఛారిటబుల్ ఆధ్వర్యంలో జరుగు ఈ వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## ఆముక్త మాల్యదలో అద్భుత వర్ణనలు

రాజాం : కవి చూసే దృష్టి కోణాన్ని బట్టే రచన వుంటుందని ఆముక్తమాల్యదలో ప్రస్ఫుటమైందని రాజాం రచయితల వేదిక నిర్వాహకుడు గార రంగనాథం అన్నారు. స్థానిక విద్యానికేతన్ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన రాజాం రచయితల వేదికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'ఆముక్త మాల్యదలో అద్భుత వర్ణనలు' అనే అంశాంపై ఆయన వివరించారు. రాజనీతి బోధన లోనే కాదు, రుతు, నగర వర్ణణ, చిత్రనలో శ్రీ కృష్ణ దేవరాయులు తనదైన ముద్ర వేశారని కొనియాడారు. రచయితకు నిశిత పరిశీలన వుంటే ఎంతటి అద్భుతాలు సృష్టించవచ్చునని తెలిపారు. రచయితలు రమణమూర్తి, గణపతిరావునాయుడు, ఈశ్వరరావు, మోహనరావు, సత్యనారాయణ, రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని కాపాడాలి

**గంటా నూకరాజు**

భీమునిపట్నం : ఆంధ్రప్రదేశ్ రాజధాని విషయమై గత 34 రోజులుగా అమరావతి రైతులు శాంతియుతంగా నిరసన తెలియజేస్తుంటే వారిపై పోలీసులు ప్రవర్తించే తీరు సరైనది కాదని భీమిలి డివిజన్ గంటా నూకరాజు ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతినే రాజధానిగా చేయాలనే ఏకైక లక్ష్యంతో అసెంబ్లీ ముట్టడికి అమరావతి జె.ఏ.సి. పిలుపునిచ్చిన పిదప తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులను హౌస్ అరెస్ట్ చేయడం లేక దారి మధ్యలో నిర్బంధించడం సరికాదని ఇలాంటి పరిణామాలు చూస్తుంటే అసలు మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక వేరే ప్రాంతంలో ఉన్నామా అనిపిస్తుందని అన్నారు. ఇప్పటికైనా ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని కాపాడాలని, మూడు రాజధానుల ప్రకటనను ప్రభుత్వం విరమించుకొని, ప్రాంతీయ అసమానతలు లేకుండా చేయాలని గంటా నూకరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### నేటి నుంచి కొత్త మెనూలో మధ్యాహ్న భోజనం

గొలుగొండ : ఈ నెల 21 నుంచి మధ్యాహ్న భోజన మెనలో కొత్త మార్పులు పాఠశాలల్లో అమలు జరుగుతుందని నాతవరం ఎంఇఒ టి.అమృతకుమార్ తెలిపారు. సోమవారం గొలుగొండ ఎంఇఒ కార్యాలయంలో మండల స్థాయి వంట ఏజెన్సీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజుల్లో కొత్తగా సోమవారం గుడ్లు కూర, మంగళవారం పులిహోర, బుధవారం కారకూరల అన్నం, గురువారం కిచిడి, టమోటా చట్నీ, శనివారం తీపి పొంగలి మార్పులు జరుగుతాయన్నారు. రేపటి నుంచి కొత్త మెనూలో వంటకాలు చేయాలని సూచించారు. దీని అమలుపై అధికార్లు, పాఠశాల కమిటీలు, సీఆర్పీలు, విద్యా సంక్షేమ సహాయకులు, వెలుగు, డ్వాక్రా గ్రూపులు పరిశీలిస్తారన్నారు.

## అప్పన్న మెట్ల మార్గం మూసివేత



సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి (అప్పన్న) మెట్ల మార్గంను దేవస్థానం అధికారులు మూసివేశారు. అప్పన్న మెట్ల మార్గంలో ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో మరమ్మత్తు పనులు చేపడుతున్న నేపథ్యంలో భక్తుల రాకపోకలు ను 21 వ తేదీ నుంచి 23 వ తేదీ వరకు మూడురోజలపాటు ఈ మార్గం మూసి వేయనున్నట్టు నడక దారి భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని అధికారులు కోరారు.

## ప్రేక్షకులను మెప్పించిన 'పుణ్యఫలం' నాటిక

రాజాం: బ్రహ్మపురంలోని బిజుపట్నాయక్ సాంస్కృతిక భవన్‌లో నిర్వహించిన 'పుణ్యఫలం' నాటిక ప్రేక్షకులను మెప్పించింది. రాజాం కళా క్రియేషన్స్ ఆధ్వర్యంలో దీన్ని ప్రదర్శించారు. సీనియర్ రంగస్థల నటుడు గోకవలస కృష్ణమూర్తి దర్శకత్వం వహించారు. జాతీయ నాటకోత్సవం సందర్భంగా ఈ ప్రదర్శన ఈనెల 18వతేదీ రాత్రి ఏర్పాటు చేసినట్లు కృష్ణమూర్తి వెల్లడించారు. రూ.12వేల నగదు పురస్కారంతో పాటు ప్రశంసాపత్రం, ప్రత్యేక జ్ఞాపిక నిర్వాహకులు అందించారని తెలిపారు.

### జివియంసిలో కారుణ్య, దివ్యాంగుల కోటా క్రింద నూతనంగా నియమింపబడిన 15 మంది అభ్యర్థులకు ఉత్తర్వులు పంపిణీ చేసిన కమిషనర్

విశాఖపట్నం : జివియంసి లో దివ్యాంగుల కోటా క్రింద నియమింప బడిన 10 మంది అభ్యర్థులకు మరియు కారుణ్య నియామకం క్రింద నియమించబడిన 5 మంది అభ్యర్థులకు కమిషనర్ గారి చేతులమీదుగా ఉత్తర్వులను అభ్యర్థులకు పంపిణీ చేసారు. మొత్తం 15 మంది అభ్యర్థులు ఆఫీస్ సబార్డినేట్, పి.హెచ్ మేస్త్రీ, పి.హెచ్ వర్కర్లు, వాచ్‌మేన్, చైన్‌మేన్, ఎలక్ట్రికల్ హెల్పర్, టాక్సుకలెక్టర్, మజ్దూరువంటి మొదలగు పోస్టులకు నియామక పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఏ.వి.రమణి, ఎ.ఓ ముత్యాలరావు, సి-సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవంతంగా పల్స్ పోలియో



పెద్దాపురం : 5సం॥రాల లోపు వయస్సు గల పిల్లలకు పెద్దాపురం పట్టణ పరిధిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి 98శాతం పిల్లలకు పల్స్ పోలియోచుక్కలు వేసినదని పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యురాలు డా.సుదీప్తి తెలిపారు. పట్టణంలో గల 28 వార్డులలో 40 ప్రదేశా లలో పిల్లలకు పోలియో చుక్కలు వేయడానికి సెంటర్లు ఏర్పాటు చేయ బడినవని తెలిపారు. పట్టణంలో 5,837 మంది పిల్లలను గుర్తించడం జరిగినది. వారిలో 98శాతం మందికి పోలియో చుక్కలు వేయడం జరిగి నదని డా.సుదీప్తి తెలిపారు. మిగిలిని వారికి కూడా మరుసటి రోజున ప్రతి ఇంటికి వెళ్ళి వారికి పోలియో చుక్కలు వేయడం జరిగినది తెలిపారు. ఈ కార్యక్రమంలో 2 మొబైల్ వాహనాలను వినియోగించి అందిరికి పోలియో చుక్కలు వేయడానికి ఏర్పాట్లు చేసినట్లు డా.సుదీప్తి అన్నారు. ఆసుపత్రి సిబ్బంది, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, హెల్త్‌వర్కర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని పల్స్ పోలియో విజయవంతం చేయడానికి కృషి చేశారని డా.సుదీప్తి తెలిపారు.

# నేటి నుంచి పాఠశాల విద్యార్థులకు మెనూ అమలు



దేవరాపల్లి : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నేటి నుంచి నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకున్నట్లు మండల విద్యాశాఖాధికారి సి హెచ్. రవీంద్రబాబు అన్నారు. స్థానిక విద్యా శాఖ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం భోజన నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్. జగన్మోహనరెడ్డి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న మధ్యాహ్నం భోజనం మెనూను నిర్వాహకులు అమలు చేయడంలో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. వారంలో విద్యార్థులకు అందించే మెనూ కు అయ్యే ఖర్చులు నిర్వాహకులు ముందే భరించాలన్నారు. ప్రభుత్వం ఆలోచనకు అనుగుణంగా మెనూ పాటించాలని తెలిపారు. మెనూ అమలులో ఎవరు అజాగ్రత్తగా ఉన్న వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పథకం అమలు తీరును విద్యా కమిటీ, పాఠశాల ప్రధానోపాధ్యా యులు తరుచు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# విశాఖ రాజధాని ప్రకటన పట్ల వైసీపీ శ్రేణులు హర్షం





దేవరాపల్లి : అసెంబ్లీలో మూడు రాజధానుల బిల్లు ప్రవేశపెట్టి విశాఖ ను పరిపాలన రాజధానిగా ప్రకటించడం పట్ల మండల వైసీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రం దేవరాపల్లిలోని నాలుగు రోడ్ల కూడలిలో సోమవారం రాత్రి థాంక్స్ సీఎం సార్ అంటూ మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు ఆధ్వర్యంలో వైసీపీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ముఖ్యమంత్రి వై ఎస్. జగన్మోహనరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, మిఠాయిలు పంచారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి విశాఖపట్నం రాజధాని ఎంతో దోహదపడుతుందని వైసీపీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు కర్రి సత్యం, వరదపురెడ్డి సింహాచలం నాయుడు, అవుగడ్డ రాంమూర్తి నాయుడు, కెవి. రమణ, వేచలపు అప్పలనాయుడు, బూడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.వి.ఎల్. ఎన్.ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# ఎన్ఎస్ఎస్ విభాగం స్వచ్ఛత పక్వాడా 2020 ప్రతిజ్ఞ



భీమునిపట్నం : స్థానిక ఎస్.వి.ఎల్. ఎన్.ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం స్వచ్ఛత పక్వాడా 2020 ప్రతిజ్ఞను కళాశాల ప్రిన్సిపల్ గ్లోరీ దయాకుమారి ఆధ్వర్యంలో సహచర అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు చేశారు. ఇందులో భాగంగా ఫ్లాగ్ రన్ కూడా నిర్వహించారు. కళాశాల ఆవర ణలో ఉన్న చెత్త కాగితాలను ప్లాస్టిక్ సంచులను ఇతర వ్యర్థ పదార్థాలను తొలగించారు. ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు స్వచ్ఛభారత్ నినాదాలతో మనవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ అధికారిని డాక్టర్ జి. నాగ లక్ష్మమ్మ మాట్లాడుతూ ఈ ప్రోగ్రాం సోమవారం నుంచి పదిహేను రోజుల పాటు స్వచ్ఛత పక్వాడా జరుగుతుందని తెలిపారు.

# అనకాపల్లిలో వైసీపీ శ్రేణుల సంబరాలు



అనకాపల్లి : విశాఖపట్నాన్ని ఎగ్జిక్యూటీవ్ రాజధానిగా ప్రకటిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపట్ల పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సంబరాలు జరిగాయి. పార్టీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వైసీపీ నాయకులు దాడి రత్నాకర్, దంతులూరి దిలీప్ కుమార్ హాజ రయ్యారు. ఈ సందర్భంగా బాణా సంచా కాల్చారు. జగన్మోహన్‌రెడ్డికి ప్రభుత్వానికి అను గుణంగా నినాదాలు చేసారు. జగ న్మోహన్‌రెడ్డి విశాఖాను ఎగ్జి క్యూటీవ్ రాజదానిగా ప్రకటించడాన్ని తెలుగు దేశంపార్టీ జీర్ణించు కోలేకపోతుం దన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సోమ వారం అసెంబ్లీలో ప్రకటనచేసారని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ఉత్త రాంధ్ర అభివృద్ధికి ఈ నిర్ణయం ఎంతగానో దోహద పడుతుందన్నారు. ప్రజలు ఈ నిర్ణయం పట్ల సానుకూలంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్య క్రమంలో మండల అధ్యక్షులు గొర్లిసూరి బాబు, పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు, జాజుల రమేష్, పలకా రాము, బొడ్డేడ అప్పారావు, కోటిపల్లి జేజుబాబు, సకల గోవింద్, గైపూరి రాజు, విల్లూరి శివసూరి, పాలమరశెట్టి మురళీకృష్ణ తది తరులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తమవుతున్న

# తెలుగుదేశం పార్టీ నాయకులు



మండల కేంద్రములో తెలుగుదేశం పార్టీ సమావేశం

అనంతగిరి : అనంతగిరి మండల కేంద్రంలో సోమవారం మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు కొట్యాడ అప్పారావు అధ్యక్షతన తెలుగు దేశం పార్టీ సమావేశం జరిగినది ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కష్టపడి పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలోఅందరూ కలిసి కట్టుగా ఉండి మండలం, జడ్పిటిసి, కైవసం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అరకు లోయ నియోజకవర్గ ఎస్సీసెల్ ఉపాధ్య క్షుడు జన్ని అప్పారావు మాట్లా డుతూ 24 వ తారీకు శుక్రవారం తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కార్యకర్తలు అందరూ రావాలని నియోజక వర్గ నాయకులు ఆరోజు వస్తున్నారని కనుక ఆ కార్యక్రమమునకు అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు.

మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అంటి పర్తి బుజ్జిబాబు మాట్లాడుతూ మండలంలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని ఏ పార్టీకి లేని కేడర్ తెలుగుదేశం పార్టీకి ఉందని మండలంలో తెలుగుదేశం పార్టీ గెలుస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బిడ్డ దేవుడు, నరాజి దయానిధి, మార్కెట్ కమిటీ సభ్యులు, పుష్పానందం, కాశీపట్నం మాజీ సర్పంచ్ శిరగం దేవుడు, చిరంజీవి, రాజ్ కుమార్, మాజీ ఎంపిటిసి జోగులు,సార దొన్ను, ,శంకర్రావు, జొన్నలు, పల్లంసింహాచలం, చంద్రరావు, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ పరిపాలన రాజధాని కావాలని

# తగరపువలసలో భారీ ర్యాలీ



భీమునిపట్నం : విశాఖ పరిపాలనా రాజధాని చేయాలని కోరుతూ ఆదివారం వై.యస్.ఆర్ సీ.పి భీమిలి నియోజకవర్గ ఎం.ఎల్.ఎ, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా జంక్షన్ లో ఉన్న అంబేత్కర్ విగ్రహానికి, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ నుంచి జాతీయ రహదారి మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ ఎం.పి ఎం.వి.వి సత్య నారాయణలు మాట్లాడుతూ ఎన్నోఏళ్లుగా ఉత్తరాంధ్ర తీవ్ర వివక్షకు గురైందని, రాజధాని విశాఖపట్నంలో ఏర్పాటైతే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన రెడ్డి విశాఖపట్నం అభివృద్ధి చేయాలనే ఆలోచన తో కార్యనిర్వాహక రాజధానిగా ప్రకటిస్తే, టిడిపి అధినేత నారా చంద్ర బాబు నాయుడు చిచ్చు పెట్టాలని చూస్తున్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు కు ఉత్తరాంధ్ర ప్రజలు బుద్ది చెబుతారని పేర్కొన్నారు. విశాఖ ప్రజలు రాజధాని ప్రకటనపై సమ్మతిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మళ్ళ విజయ ప్రసాద్, విజయనిర్మల, వర్తక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ వ్యాపార సంఘాలు, వైకాపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈనెల 27 నుంచి శ్రీ వరసిద్ధి వినాయక

# లలిత సుందరేశ్వర శక్తి పీఠం 18వ వార్షికోత్సవం



విశాఖపట్నం : శ్రీ వరసిద్ధి వినాయక లలిత సుందరేశ్వర శక్తి పీఠం 18వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ శతచండీ పాసుపత రుద్రయాగము తో శ్రీ లలితా పీఠం శిఖర ధ్వజస్తంభ శ్రీ చక్ర యంత్ర స్థాపన మహా కుంభాభిషేకం జగద్గురు శంకరాచార్య విద్యారణ్య భారతి స్వామి దివ్య కర్ర కమలములచే నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు, యాగ నిర్వాహకులు కాండూరు లక్ష్మణ స్వామి తెలిపారు. కిర్లంపూడి లేఅవుట్ లో గల శ్రీ లలితా పీఠం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 1 న ఉదయం ఆలయ శిఖర ధ్వజస్తంభాది ప్రతిష్ఠ మహా కుంభాభిషేకం జరుగుతుందన్నారు. ఈనెల 27న శోభా యాత్ర, సర్వతో భద్ర మండల అర్చన, 29 న సామూహిక కన్యా పూజోత్సవం, శ్రీ లలిత త్రిపుర సుందరి అమ్మవారి సహస్ర కలశాభిషేకం, 30న శ్రీ లలితా త్రిపుర సుందరి అమ్మవారి సహస్ర కలశాభిషేకం, 31న శ్రీ మహాలక్ష్మి దిష్టి హెూమంతో శత చండీ పాశుపత రుద్ర యాగం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు.

ఈ మహెూత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు అవ్వాలని కోరారు. ఈ సమావేశంలో శ్రీ లలితా పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చిట్టి పంతులు, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రోబోలతో కీళ్ళ మార్పిడి



విశాఖపట్నం : రోబోటిక్ మోకాళ్ళ మార్పిడి టెక్నాలజీ వలన మానవ తప్పిదాలు లేకుండా కీళ్ల మార్పిడి ఆపరేషన్స్ దిగ్విజయ ఫలితాలు ఇచ్చాయని క్యూ వన్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ రమణమూర్తి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి సారిగా క్యూ వన్ హాస్పిటల్‌లో రోబోటిక్ మోకాళ్ళ మార్పిడి సదస్సు నిర్వహించామన్నారు. అయితే ఈ సదస్సులో భారతదేశం నలుమూలల నుంచి 150 మంది ప్రతి నిధులు పాల్గొన్నారని తెలిపారు అనుభవ జ్ఞులైన కీళ్ల మార్పిడి వైద్యులు ఈ సదస్సుకు హాజరు కావడం జరిగింది అన్నారు. అయితే ప్రధానంగా ఈ సదస్సులో రోబోటిక్ ప్రత్యేక కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు లైవ్ సర్జరీ నాతోపాటు డాక్టర్ అశోక్ కుమార్ డాక్టర్ అనుపు లో పాల్గొన్నారని డాక్టర్ రమణమూర్తి చెప్పారు. రోబోటిక్ అసిస్టెడ్ రీప్లేస్మెంట్ పద్ధతి ద్వారా కృత్రిమ మోకాళ్ళు త్వరగా కోలుకొని నొప్పిలేని జీవితాన్ని ప్రతి ఒక్క పేషెంట్ కి అందించ గలమని డాక్టర్ రమణమూర్తి భరోసా ఇచ్చారు.

# విజన్ విలేఖరిపై దాడి

నాతవరం : నాతవరం మండలం విజన్ విలేకరిగా పని చేస్తున్న మహాలక్ష్మిదొరను సోమవారం గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. ఈ దాడిలో విలేకరి తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల్లోకి వెళితే నాతవరం మండలం తాండవ జంక్షన్ నుంచి బైక్‌పై నర్సీపట్నం వెళ్తుండగా బెన్నవరం వద్ద గుర్తు తెలియని వ్యక్తులు వెనుక నుంచి కర్రలతో దాడి చేసి తీవ్ర గాయపర్చారు. ఈ దాడులో దొరకు తీవ్రంగా గాయాలు కావడంతో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. నర్సీపట్నం రూరల్ సిఐ కె.అప్పలనాయుడు ఏరియా ఆసుపత్రికి చేరుకొని సంఘటన విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాతవరం ఎస్సై జె.రమేష్ నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి వెళ్లి సంఘటన సంబందించి వివరాలను నమోదు చేసుకున్నారు.

# ఆర్.కె. బీచ్‌లో నిర్వహించిన పరేడ్‌ను పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్, అధికారులు











## దేవస్థానంలో గతంలో పనిచేసిన పైడిపాలను తిరిగి విధులలోకి తీసుకోవాలి - చిలుకూరి

### - పైడిపాలను విధులలోకి తీసుకోవాలని కోరుతూ ఈవో త్రినాధరవుకు సిఫారసు చేస్తున్న జిల్లా బీజేపీ అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్



అన్నవరం: తూ.గో. జిల్లా శంఖవరం మండలం మండపం గ్రామానికి చెందిన శ్రీమతి ఎమ్మిలి.పైడిపాల అనే హిందూ మాల మహిళ అన్నవరం దేవస్థానం లో గత 20 సంవత్సరాలు నుంచి అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తుంది.అయితే వైయస్ఆర్ కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎటువంటి కారణం లేకుండా శ్రీమతి పైడిపాలను విధుల నుండి తొలగించడం జరిగింది. అయితే ఆమె తన సమస్యను బీజేపీ జిల్లా అధ్యక్షులు చిలుకూరి.రామ్ కుమార్ గారి ద ృష్టి కి తీసుకువెళ్లగా ఆయన మానవత్వ ద ృక్పథంతో స్పందించి సోమవారం అన్నవరం దేవస్థానం ఈవో వి.త్రినాధరావు ను కలిసారు.ఈ సందర్భంగా ఆయన శ్రీమతి పైడిపాలను తిరిగి మరలా విధులలోనికి తీసుకోవాలని సిఫారసు చేస్తూ సిఫారసు పత్రమును అందజేశారు.దీనితో పాటు ఆమెను తిరిగి దేవస్థానంలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేయుటకు విధులలోకి తీసుకోవాలని సిఫారసు చేస్తూ హ్యూమన్ రైట్స్ ఆఫీస్,ఎస్సీ కమిషనర్ కు కూడా ఈ వినతి పత్రం కాపీ అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శంఖవరం మండల బీజేపీ అధ్యక్షులు పడాల.నాగు,ఉపాధ్యక్షులు అప్పికొండ. జోగిబాబు,భాదితురాలు శ్రీమతి ఎమ్మిలి.పైడిపాల,దేవిశెట్టి. ఏసుబాబు,సప్పా. మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## మూడు రాజధానుల నిర్ణయాన్ని హర్షిస్తూ నందిగామ నియోజకవర్గంలో సంబరాలు




నందిగామ : రాజధాని ఒక చోట ఉంటే అభివ ృద్ధి ఒక చోటే కేంద్రీక ృతం అవుతుందని కానీ వికేంద్రీకరణతోనే 13 జిల్లాలకు సమన్యాయం జరుగుతుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారులి. మూడు రాజధానుల నిర్ణయాన్ని నిర్ణయాన్ని హర్షిస్తూ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి గాంధీ సెంటర్లో టపాసులు కాల్చి సంబరాలు చేశారు. ముందుగా దివంగత మహానేత వైయస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయంతో రాష్ట్రం సమగ్రాభివ ృద్ధి చెందుతుందన్నారు. చంద్రబాబు అనాలోచిత నిర్ణయాల వల్ల ఐదేళ్లపాటు ఆంధ్ర ప్రజలకు రాజధాని లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు ,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయంపై తెలుగుదేశం పార్టీ నేతలు తప్ప, అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వంలో భ్రమరావతి పేరుతో ప్రజలను మోసం చేసేలా కాకుండా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు అవుతున్నాయని తెలిపారు.

## వినియోగదారుల ఇంటి వద్దకే ఇసుక



శ్రీకాకుళం: జిల్లాలో ఈ నెల 22 తేది నుండి వినియోగదారులకు ఇంటి వద్దకే ఇసుక పంపిణీ చేయనున్నట్లు గనుల శాఖ రాష్ట్రకార్యాలయ ఉప సంచాలకులు శ్రీనివాస్ చౌదరి తెలిపారు. సోమవారం కలెక్టరు కార్యాలయ స్పందన భవనంలో ఇసుక రవాణాదారులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే ఈ విధానం కొన్ని జిల్లాలలో అమలులో ఉందని, మిగిలిన జిల్లాల్లో 22 వ తేది నుండి అమలు చేస్తున్నట్లు ఆయన తెలపారు. ఇసుకను రవాణా చేస్తున్న వాహన యజమానులు గనుల శాఖ ఏర్పాటుచేసిన యాప్ ను ఫోనులో డౌన్ లోడు చేసుకోవాలన్నారు. ఈ విధానం ద్వారా రవాణా చేస్తున్న వాహనాలకు జి.పి.ఎస్. తప్పనిసరిగా ఉండాలన్నారు. వాహన యజమానులు తమ పేరు, పాన్, బ్యాంకు అక్కౌంటు తదితర వివరాలను యాప్ నందు పొందుపరచాలన్నారు. యాప్ నందు నమోదై ఆమోదం తెలిపిన వాహనదారులకు ఇసుక రవాణాకు సంబంధించిన ఆర్డర్లను నేరుగా పంపిస్తామని, ఆర్డరు అందుకున్న 4 గంటలలో ఇసుకను తీసుకోవాలని, లేనియెడల ఆర్డరు కేన్సిల్ అవుతుందని తెలిపారు. రవాణా ఖర్చులను మైనింగుశాఖ వాహనదారులకు చెల్లింపులు చేస్తుందని తెలిపారు. ఈ విధానంలో జిల్లా ప్రాతిపదికన ఇసుక రవాణా జరుగుందని, అయితే శ్రీకాకుళం నుండి మాత్రం విశాఖపట్నం, విజయనగరం జిల్లాలకు కూడా రవాణా చేస్తామన్నారు.

రవాణాశాఖ ఉప కమీషనరు వి. సుందర్ మాట్లాడుతూ ఈ విధానం అమలులోనికి వచ్చిన పిదప నిబంధనలకు విరుద్దంగా ఇసుక రవాణా చేయరాదని, నిబంధనలకు వ్యతిరేకంగా రవాణా చేయు వాహనాలను సీజ్ చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.టి.జి.స్. ప్రతినిధి విశ్వేశ్వర్ ఈ విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గనుల శాఖ ఉప సంచాలకులు ఎస్.కె.వి.సత్య నారాయణ, రవాణాశాఖ సిబ్బంది, వాహనయజ మానులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 5న జీజీహెచ్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



కాకినాడ: ఉభయ గోదావరి జిల్లాలారోగ్య ప్రదాయిని, రంగరాయ వైద్య కళాశాల బోధనాసుపత్రి అయిన కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ప్రారంభించి 163సం॥లు పూర్తి అయినందున ఫిబ్రవరి 5న ఆసుపత్రి వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎం.రాఘు వేంద్ర రావు వెల్లడించారు.జీజీహెచ్ సూపరిం టెండెంట్ ఛాంబర్‌లో సోమవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ స్థానిక జగన్నాధపురం నేటి మహిళా కళాశాలలో 1856లో సివిల్ ఆసుపత్రిగా ప్రారంభమై 163సం॥లు పూర్తి చేసుకొంద న్నారు.ఆరోగ్య ప్రదాయినిగా ఎన్నో మైలు రాళ్ళను ఈ ఆసుపత్రి 1895లో ఇడ్కడికి మార్చబడిందని 1918సం॥లో పూర్తిస్థాయి ఆసుపత్రిగా ఏర్పడిందన్నారు.1930లో 65 పడకలలతో ఏర్పాటు చేసారని,1941లో నేటి మాతా శిశు విభాగంలో ఏర్పడిం దన్నారు. 1958లో స్థాపించబడిన రంగరాయ వైద్య కళాశాలకు అనుబంధ ఆసుపత్రిగా ప్రభుత్వం అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.ప్రస్తుతం ఆసుపత్రి లో1965 పడకలు ప్రతీ రోజు 3వేలమంది ఇన్ పేషంట్లతో రోజుకు 60 ఆపరేషన్‌లతో సం॥రానికి 30వేల ఆపరేషన్‌లు నిర్వ హించి రాష్రంలోనే ఆగ్రగామిగా వెలుగొం దుతుందన్నారు. ప్రస్తుతం ఆత్యాధునిక పరికరాలతో అన్ని రకాల శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరుగుతందని,24 గం॥ల లేబరేటరీ అందుబాటులో ఉందన్నారు. ఇప్పటి వరకు 54 మంది ఆసుపత్రి పర్యావేక్షకులు పని చేయగా, తాను 55వ పర్యావేక్షకునిగా విధులు నిర్వర్తిస్తున్నానని, 252 మంది వైద్యులు,325 మంది నర్సులు,1020 పారామెడికల్ సిబ్బంది, 140 మంది సెక్యూరిటీ సిబ్బందితో 24గంటల పాటు నైపుణ్య మైన వైద్యసేలు అందించడం జరుగుతం దన్నారు. ఫిబ్రవరి 5న జరిగే వ్యవస్థాపక దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధులుగా ఆరోగ్యశాఖా మంత్రి ఆళ్ళ కాళీకృష్ణ ప్రసాద్ (నాని),వ్యవసాయ శాఖా మంత్రి కురసాల కన్నబాబు, ఉప ముఖ్యమంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎంపీ వంగా గీతా విశ్వనాధ్,స్థానిక శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కలక్టర్ డి. మురళీధర్ రెడ్డి ఇతర ప్రజా ప్రతినిధులు, పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో మహాలక్ష్మి, సిఎస్ఆర్ఎంఓ పద్మాశశిధర్,డా.విజయేంద్ర,డా.గిరిధర్,డా .ప్రసన్న ,ఏపీ ఎన్‌జీఓ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాస్,ఏపీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు బూరిగ ఆశీర్వాదం,పాలపర్తి మూర్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పోలియో నిర్మూలను అందరి బాధ్యత

కాకినాడ : పోలియో మహమ్మారిని నిర్మూలించటం ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని ది పిఎంపీ అసోసియేషన్ కాకినాడ బిల్డింగ్ కమిటీ ఛైర్మన్ సిహెచ్. ఏడుకొండలు అన్నారు.

కొత్త కాకినాడ మున్సిపల్ స్కూల్ లో పోలియో చుక్కల మందు శిబిరంలో పిల్లలకి చుక్కల మందు వేశారు, తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న కుమారి,దుర్గ,ఆశవర్కర్ గురువులమ్మ,ఖాజా తదితరులు పాల్గొన్నారు.








## కె కె రాజు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

ఆంధ్రప్రదేశ్ పరిపాలన రాజధానిగా విశాఖపట్నంను ప్రకటిస్తు అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టి, ఆమోదించడాన్నీ స్వాగతిస్తూ విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసీపీ కార్యాలయం వద్ద నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు ఆధ్వర్యంలో బాణా సంచా కాలుస్తూ సంబరాలు జరవుకున్నారు. అనంతరం నార్త్ వైసీపీ కార్యాలయం నుండి నగర వైసీపీ ప్రధాన (కృష్ణ కాలేజ) కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీ రాష్ట్ర, పార్లమెంట్, సిటీ నాయకులు జాన్ వెస్లీ, మళ్ల విజయప్రసాద్, కోలా గురువులు, కొయ్య ప్రసాదరెడ్డి, మాజీ కార్పొ రేటర్లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్య క్షులు నాయకులు, బూత్ కన్వీనర్లు, సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కుబడి..



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా విశాఖపట్నంను పరిపాలన రాజధానిగా ప్రకటించచిన సందర్భంగా విశాఖపట్నం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర కార్యాలయం నుండి బైక్ ర్యాలీ సంపత్ వినాయక గుడి వరకు జరిగింది. అనంతరం సంపత్ వినాయకుని గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి 101 కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నగర అధ్యక్షుడు వంశీక ృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరగగా కార్యక్రమంలో వీఎంఆర్డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్, నార్త్ ఇంచార్జి కేకే రాజు, తూర్పు ఇంచార్జ్ అక్కరమాని విజయనిర్మల, గరికిన గౌరి, బొని శివరామ కృష్ణ, కొయ్య ప్రసాదరెడ్డి, కోలా గురువులు, జాన్ వెస్లీ, వైసీపీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేశారు.

# జీవీఎంసీ ఎన్నికల్లో విజయమే ధ్యేయం

### విశాఖ నగర కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు సంకు వెంకటేశ్వరావు



విశాఖపట్నం : రానున్న మహానగర పాలక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పని చేయాలని విశాఖ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సంకు వెంకటేశ్వర రావు పిలుపునిచ్చారు. జగదాంబ వద్ద నున్న నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనకాపల్లి నుంచి భీమిలి వరకు ఉన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్‌ల సమావేశం జరిగింది. సంకు వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రానున్న జీవీఎంసీ ఎన్నికలకు ఏ విధంగా సమాయత్తం కావాలో పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. పీసీసీ అధ్యక్షులు శైలజానాథ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం సంతరించు కుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం ద్వారానే ఎన్నికల్లో విజయం సాధ్యం అన్నారు. ఇదే సమయంలో స్థానిక నాయకులు ప్రజా సమస్యలపై ద ృష్టి సారించి వారికి దగ్గర కావాలన్నారు. ప్రజల్లో పార్టీ పట్ల విశ్వాసం, నమ్మకం పెంచడం ద్వారా జీవీఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగర వేయవచ్చునన్నారు. సమావేశంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణ కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను చూసి ప్రజలు కాంగ్రెస్ వైపు మక్కువ చూపుతున్నారని చెప్పారు. సమావేశంలో గొల్లకోట సుబ్బారావు, కోటేశ్వరరావు, వజ్జిపర్తి శ్రీనివాస్, గుత్తుల శ్రీనివాస్ గంగాధర్, హైదర్ అలీ సింకా, ఆడారి రమేష్, రామదాసు, శ్రీనివాస్, వార్డు అధ్యక్షులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విశాఖ పట్నం విమానాశ్రయానికి చేరుకున్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్య సభ సభ్యుడు వి.విజయ సాయి రెడ్డికి పుష్పగుచ్ఛంతో వైసీపీ శ్రేణులతో స్వాగతం పలుకుతున్న వైసీపీ నగర అధ్యక్షుడు వంశీక ృష్ణ శ్రీనివాస్

## బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నడ్డా

న్యూఢిల్లీ: భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షుడిగా జగత్ ప్రకాశ్ నడ్డా సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బీజేపీ ప్రస్తుత అధ్యక్షుడు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా నడ్డాకు అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. జేపీ నడ్డా పార్టీ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు బీజేపీ సంస్థాగత ఎన్నికల ఇన్‌చార్జ్ రాధామోహన్‌సింగ్ నియామకపత్రాన్ని అందించారు. నడ్డా ప్రస్తుతం బీజేపీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఉన్న సంగతి తెలిసిందే. గత మేలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ ఉత్తరప్రదేశ్ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా నడ్డా వ్యవహరించారు.

**ఒక వ్యక్తికి ఒకే పదవి..**

బీజేపీ అధ్యక్షుడిగా ఐదున్నరేళ్లకు పైగా పనిచేసిన అమిత్ పార్టీని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లారు. అమిత్ షా హయంలోనే బీజేపీ కేంద్రంలో రెండు సార్లు, పలు రాష్ట్రాల్లోనూ అధికారంలోకి వచ్చింది. మోదీ తాజా ప్రభుత్వంలో అమిత్ షాకు కీలకమైన హోంమంత్రి పదవి దక్కింది. దీంతో ఒక వ్యక్తికి ఒకే పదవి అనే సంప్రదాయం ప్రకారం పార్టీ అధ్యక్ష పదవి కోసం మరొకరిని ఎన్నుకోవడం అనివార్యమైంది.



రాష్టంలో మూడు రాజధానుల ప్రకటనకు మద్దతుగా వైస్సార్సీపీ రాష్ట్ర సీఈసీ సభ్యులు, పార్టీ పూర్వపు జిల్లా అధ్యక్షురాలు, మంత్రి క ృష్ణదాస్ సతీమణి ధర్మాన పద్మప్రియ ఆధ్వర్యంలో నరసన్నపేటలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పటానికి పాలాభిషేకం చేసి కేక్ కటింగ్ నిర్వహించి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమక్షంలో సోమవారం ఉదయం సంబరాలు చేసుకున్నారు. అంతకుమునుపు పార్టీ కార్యాలయం నుంచి నరసన్నపేట ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహించి, దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకుడు, నరసన్నపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరంగి మురళీ బాబు మరియు నాయకులు పాల్గొన్నారు.

# ఉమ్మడి రాజధాని ఉన్నా బాబు ఎందుకు వచ్చేశారు..?

- ఇంకా కరువు ప్రాంతంగానే ఉన్నాం
- వెనుకబాటు కారణంగానే ఉద్యమాలు
- అమరావతితో గత ప్రభుత్వం విఫలమైంది
- వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు



అమరావతి : చంద్రబాబు నాయుడు అనాలోచిత రాజకీయ నిర్ణయాల కారణంగానే ఆంధ్రరాష్ట్ర ప్రజలు రాజధాని లేకుండా మిగిలిపోయారని వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు విమర్శించారు. దేశానికి స్వాతంత్ర్య వచ్చి 72 ఏళ్లు గడిచినా.. ఇంకా కరువు ప్రాంతంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఒక్క ప్రాంతాన్ని మాత్రమే అభివ ృద్ధి చేసి మిగతా ప్రాంతాలపై కుట్రపూరింతగా వివక్ష చూపడం వల్లనే వెనుకబడి పోతున్నాయని అన్నారు. కేవలం వెనుకబాటు తనం కారణంగానే తెలంగాణ ఉద్యమం? వచ్చిందని, విభజన అనంతరం హైదరాబాద్ నుంచి పారిపోయి రావడానికి చంద్రబాబు నాయుడే కారణమని మండిపడ్డారు. ఉత్తరాంధ్ర నుంచి ఇప్పటికీ ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోందని వ్యాఖ్యానించారు. సోమవారం శాసన సభలో వికేంద్రీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా మంత్రి కన్నబాబు సుదీర్ఘ ప్రసంగం చేశారు.

ప్రాంతాలపై వివక్ష చూపడం ఏ ప్రభుత్వానికి సరైనది కాదు. 1953లో ఆంధ్ర రాష్ట్రంగా ఏర్పడిప్పుడు కర్నూలును రాజధానిగా నిర్మించాలి అనుకున్నాం. అంతలోనే ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుతో తిరిగి హైదరాబాద్ వెళ్లిపోయాం. 2014లో రాష్ట్ర విభజనతో మళ్లీ హైదరాబాద్ నుంచి సర్దుకుని రావాల్సి వచ్చింది. పదేళ్ల పాటు ఉమ్మడి రాజధానిగా ఉన్నా.. చంద్రబాబు నాయుడు ఎందుకు పారిపోయి రావాల్సి వచ్చింది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వీటన్నింటిపై రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చసాగుతోంది. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జీఎన్‌రావు, బీసీజీ, హైపవర్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కమిటీలన్ని వికేంద్రీకరణ జరపాలని నిర్ధారించాయి. వీటకంటే ముందే కేంద్ర ప్రభుత్వం నియమించిన శివరామక ృష్ణ కమిటీ కూడా వికేంద్రీకరణకే ముగ్గుచూపింది. సూపర్ క్యాపిటల్‌ను నిర్మించవద్దని కూడా సూచించింది.

# స్పందన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించండి

### మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వర రావు



సిరిపురం : వీఎంఆర్డీఏకు వచ్చిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కారమయ్యేలా చూడాలని అధికారులకు కమిషనర్ కోటేశ్వర రావు ఆదేశించారు.

సోమవారం వ్యధ విభాగానికి పదిహేడు దరఖాస్తులు అందాయి. భూ సంబంధిత అంశాలకు పరిష్కారం కోరుతూ ఎస్టేట్ కు 7 దరఖాస్తులు అందాయి. ప్లానింగ్ కు ఏడు, పి.సి.పి.ఐ.ఆర్ కు రెండు ఎల్.ఆర్.ఎస్. కోసం దరఖాస్తులు అందాయి.

అలాట్మెంట్ కు ఒక్క దరఖాస్తు రాగా వాటిని ఆయా విభాగాలకు పంపుతు సత్వరమే జవాబులు అందజేయాలని కమిషనర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో సెక్రెటరీ శ్రీనివాస్, ఎస్.ఈ రామ్మోహన్ రావు, చీఫ్ అర్బన్ ప్లానర్ సురేష్, ఎస్టేట్ అధికారి లక్ష్మణ మూర్తి , చీఫ్ అక్కౌంట్స్ అధికారి హరిప్రసాద్, ఈఈ లు, ప్లానింగ్ అధికారులు తదితరులు హాజరైనారు.

# పరీక్ష పే చర్చా: ప్రధాని మోదీ



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ ఓ ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. చంద్రయాన్-2 విక్రమ్ ల్యాండర్ సాంకేతిక కారణాలతో విఫలమైన రోజు తనకు నిద్ర పట్టలేదని మోదీ చెప్పారు. ఆ రాత్రి నిద్రపోలేదని పేర్కొన్నారు. విద్యార్థులకు పరీక్షల కాలం సమీపిస్తుండటంతో మోదీ సోమవారం 'పరీక్ష పే చర్చా' కార్యక్రమం నిర్వహించారు. న్యూఢిల్లీలో జరిగిన ఈ కార్యక్రమంలో 2 వేల మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ విద్యార్థులతో మాట్లాడు తూ.. చంద్రయాన్-2 లాంచ్ మిషన్‌ను వీక్షించేం దుకు వెళ్లవద్దని తనకు పలువురు సూచించారు. అది విజయవంతం అవుతుందనే నమ్మకం లేదని.. విఫలమైతే పరిస్థితి ఎలా ఉంటుందోనని వారు అన్నారు. కానీ నేను మాత్రం ఇస్రోకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నాను. అయితే విక్రమ్ ల్యాండర్‌తో సంబంధాలు తెగిపోయాయని ఇస్రో శాస్త్రవేత్తలు చెప్పిన తరువాత.. నేను అక్కడి నుంచి హోటల్‌కు వెళ్లిపోయాను. కానీ ఈ పరిణామంతో అసంత ృప్తి చెందలేదు. ఆ తర్వాత పీఎంవో అధికారులును పిలిచి ఇస్రో శాస్త్రవేత్తలతో రేపు ఉదయం సమావేశం ఏర్పాటు చేయాల్సిందిగా సూచించాను. వెంటనే తన షెడ్యూల్‌ను మార్చవల్సిందిగా పీఎంవో బ ృందాన్ని ఆదేశించాను. మరుసటి రోజు ఉదయమే శాస్త్రవేత్తలతో భేటీ అయ్యాను. ఈ సందర్భంగా చంద్రయాన్-2 కోసం కష్టపడిన శాస్త్రవేత్తల శ్రమను అభినందించాను. నా భావాలను వారితో పంచుకున్నాను. ఈ ఘటన ఓటమి నుంచి గెలుపు పాఠాలు నేర్పిందన్నాను. రాబోయే రోజుల్లో భారీ విజయాలు సాధించవచ్చని చెప్పాను. మనం అనుకున్న విధంగా చంద్రుని ఉపరితలాన్ని చేరుకోలేపోయాం.. కానీ దీనిని ఓ కవి మాత్రం చంద్రున్ని తాకలానే తాపత్రాయంతో విక్రమ్ ల్యాండర్ వేగంగా దూసకెళ్లిందని అభివర్ణించారు'

# మమ్మల్ని కాల్చేయండి సార్.. చచ్చిపోతాం..

- భూదేవి తల్లిని వదిలేశాం
- నిరసన తెలిపేందుకు కూడా హక్కు లేదా?
- ఏమిటీ పోలీసుల నిర్దాక్షిణ్యం
- రాజధాని రైతుల ఆవేదన









అమరావతిః మూడు రాజధానులపై రాష్ట్ర అసెంబ్లీలో ప్రభుత్వం వికేంద్రీకరణ బిల్లు ప్రవేశపెట్టి చర్చ చేపట్టిన నేపథ్యంలో రాజధాని రైతులు ఆందోళనలు ముమ్మరం చేశారు. తమ ఇళ్ల నుంచి అసెంబ్లీ వైపు పరుగులు పెడుతున్నారు. జాతీయ జెండాలు, నల్ల జెండాలు పట్టుకుని నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ఎలాంటి ఆందోళనలకు అనుమతులు లేవని పోలీసులు చెబుతున్నా రైతులు మాత్రం వెరవడం లేదు. తమ త్యాగాలను గుర్తించాలని రైతులు వేడుకుంటున్నారు. ఈ నేపథ్యంలో నిరసన ప్రదర్శన చేస్తున్న ఓ రైతు పోలీసు అధికారితో మాట్లాడిన మాటలు వైరల్ అవుతున్నాయి. నిరసన చెప్పేందుకు కూడా ఈ ఆంక్షలు ఏంటని పోలీసు ఉన్నతాధికారిని రైతు ప్రశ్నించారు. 'మమ్మల్ని కాల్చేయండి సార్.. చచ్చిపోతాం.. నిరసన తెలిపే హక్కు కూడా లేదా' అంటూ ఓ రాజధాని రైతు తన ఆగ్రహావేశాన్ని వ్యక్తం చేశారు. "ఈ జెండా వల్ల ఎవరికి నష్టం ఉంది సర్.. అడుక్కుతినేందుకు రోడ్డు మీద పడ్డాం. నిరసన కూడా చెప్పనివ్వకపోతే.. మమ్మల్ని కాల్చేయండి సర్.. చచ్చిపోతాం. ఇంతకన్నా మేము ఇంకేం చేయగలం. భూదేవి తల్లిని వదిలిపెట్టాం.." అంటూ ఓ రాజధాని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా పోలీసు అక్కడి నుంచి వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేయడంతో.. "నిరసన తెలిపేందుకు హక్కు లేకుండా.. ఏంటండీ ఈ అమానుషం" అంటూ అక్కడి నుంచి భారంగా వెనుదిరిగారు.

అలాగే అమరావతే రాజధానిగా ఉండాలని కోరుతూ.. సీఎం జగన్, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాజధాని రైతులు నినాదాలు చేస్తున్నారు. రాజధాని గ్రామాల్లోని పలు వీధుల్లో పోలీసులు కవాతు చేస్తూ ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాకుండా వలలను కూడా ఏర్పాటు చేస్తూ ఇంటి ముందు నిలబడుతున్నారు. ఈ నేపథ్యంలో వెలగపూడిలో కుటుంబంతో కలిసి నిరసనల్లో పాల్గొంటున్న ఓ ఇంజినీరింగ్ విద్యార్థిని ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. పోలీసులు నిర్దాక్షిణ్యంగా వ్యవహరించడమే ఇందుకు కారణమంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com